విద్యుత్ షాక్‌తో రైతు మృతి



మృతిచెందిన సిద్ధయ్య

నవతెలంగాణ-దోమకొండ

విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన ఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. ఏఎస్ఐ సుబ్రహ్మణ్య చారి తెలిపిన వివరాల ప్రకారం దోమకొండ మండలంలోని సంగమేశ్వరు గ్రామానికి చెందిన మొగుల్ల సిద్దయ్య (53) వ్యవసాయ క్షేత్రం వద్ద మొక్కజొన్న పంటకు నీరు పెట్టడానికి వెళ్లారు. బోరు స్టార్టర్ డబ్బాను ముట్టుకోగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందారని ఏఎస్ఐ సుబ్రహ్మణ్య చారి తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకుని శవ పంచనామ నిర్వహించి మృతుని దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు మృతుని కుటుంబసభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న మనీ పోలీసులు తెలిపారు.

నాలుగు రోజుల పాటు మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-నిజాంసాగర్/పెద్దకొడప్‌గల్



జుక్కల్ సెగ్మెంట్ పరిధిలోని మిషన్ భగీరథ 145 ఎంఎల్‌డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ప్రధాన పిసిసిపి పైప్ లైన్ లీకేజ్ రావడం వలన అలాగే మరమ్మత్తుల నిర్వహణ కారణంగా మోటార్స్ నిలిపివేశామని, నీటి సరఫరాలో అంతరాయం కలగనున్నట్టు బాన్సువాడ డివిజన్ మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్వప్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున బాన్సువాడ, జుక్కల్, బోధన్, ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని గ్రామాలకు బల్క్ నీటి సరఫరాలో 22 నుంచి 26 వరకు అంతరాయం ఉంటుందని తెలిపారు. కావున ప్రజలు సహకరించాలని సూచించారు.

అర్హులందరికీ లబ్ధి చేకూర్చేందుకే గ్రామసభలు

- జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-ఆర్మూర్/మోర్తాడ్/తాడ్వాయి

సంక్షేమ పథకాల ద్వారా అర్హులందరికీ లబ్ధి చేకూర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహిస్తోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద లబ్ధి పొందేందుకు గాను అర్హులైన ప్రతి ఒక్కరు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. ఆర్మూర్ మండలంలోని గోవింద్ పెట్, మోర్తాడ్ మండలం సుంకేట్ గ్రామాలలో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో కలెక్టర్ పాల్గొన్నారు. ఆయా పథకాల కింద అర్హులుగా గుర్తించబడిన వారి ముసాయిదా జాబితాను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. జాబితాలో పేర్లు లేని వారి నుండి అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం గ్రామ సభల్లో చదివి వినిపించిన పేర్లు ముసాయిదా జాబితా మాత్రమేనని, ఇందులో అనర్హులు ఉంటే వారి పేర్లను లబ్దిదారుల జాబితా నుండి తొలగించనున్నట్టు తెలిపారు. అదే సమయంలో ఇంకనూ ఎవరైనా అర్హులు మిగిలి ఉంటే వారి నుండి దరఖాస్తులు స్వీకరించేందుకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ సభలు నిర్వహిస్తోందని తెలిపారు. ఒకవేళ ఏవైనా కారణాల వల్ల గ్రామ సభలలో ఎవరైనా దరఖాస్తులు చేసుకోలేకపోయిన వారు ఈ నెల 24వ తేదీ అనంతరం మండల పరిషత్ కార్యాలయాలలో గల ప్రజా పాలన సేవ కేంద్రాలలో కూడా దరఖాస్తులు అందించవచ్చని సూచించారు. ఇప్పటి వరకు వివిధ మార్గాల ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి రూపొందించిన ముసాయిదా జాబితాను ప్రజల పరిశీలన కోసం గ్రామ పంచాయతీ బోర్డులపై అతికిం చినట్టు తెలిపారు. ముసాయిదా జాబితాలో అనర్హులు ఉన్నట్లు గుర్తిస్తే, అధికారులకు లిఖితపూర్వకంగా లేదా ఫోన్ ద్వారా తెలియజేయవచ్చని, నేరుగా కూడా సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు.



మోర్తాడ్ మండలం సుంకేట్‌లో మాట్లాడుతున్న కలెక్టర్



తాడ్వాయి మండలం బ్రహ్మాజివాడిలో మాట్లాడుతున్న కలెక్టర్

సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ముసాయిదా జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళనకు, అపోహలకు గురి కావలసిన అవసరం లేదన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామని భరోసా కల్పించారు. ఈ మేరకు గ్రామాలలో అర్హులైన వారు ఆయా సంక్షేమ పథకాల కింద దరఖాస్తులు చేసుకునేలా విద్యా వంతులు, యువకులు, గ్రామ పెద్దలు చొరవ చూపాలని సూచించారు.

సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి

కాగా, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్ల మోసాలకు పాల్పడే అవకాశం ఉందని సుంకేట్ గ్రామసభలో స్థానిక ఎస్.ఐ ప్రజలను అప్రమత్తం చేశారు. సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని ఎవరైనా కొత్త ఫోన్ నెంబర్ల నుండి కాల్ చేస్తే, అలాంటి వారిని నమ్మకూడదని, సంబంధిత అధికారులను సంప్రదించి నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఫోన్లో బ్యాంక్ ఖాతా నెంబర్లు, ఓటీపీ నెంబర్లు, ఆధార్ కార్డు నెంబర్లు తెలుపవద్దని జాగ్రత్తలు సూచించారు. గ్రామ సభలలో ఆర్డీఓ రాజాగౌడ్, మోర్తాడ్ మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో తిరుమల, మండల వ్యవసాయ అధికారి హరీష్ పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలి : కలెక్టర్

తాడ్వాయి : సంక్షేమ పథకాల జాబితాలో లబ్ధిదారుల పేర్లు రాకుంటే దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం మండలంలోని బ్రహ్మాజీ వాడి గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. అర్హులైన లబ్ధిదారుల పేర్లు ఎంపిక చేసిన జాబితాలో లేకుంటే అవసరమైన ధ్రువపత్రాలతో మండల కార్యాల్లో రైతు భరోసా, ఇండ్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, వంటి పథకాలకు ఏర్పాటు చేసిన కౌంటర్లులో అందజేయాలని సూచించారు. ప్రభుత్వం బలహీనవర్గాల పేదల కోసం ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని సూచించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితా తయారు చేయాలని పేర్కొన్నారు. కంకల్, దేవాయపల్లి, బ్రహ్మాజీ వాడి, సోమరం, గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమాలలో మండల ప్రత్యేక అధికారి రాజారాం, ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, వ్యవసాయ శాఖ అధికారి నరసింహులు, ఏఈఓ శ్రావణ్ కుమార్, ఎంపిఓ సవితారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖ ముమ్మర తనిఖీలు

- నవతెలంగాణ ఎఫెక్ట్

నవతెలంగాణ-భిక్కనూర్



"కూల్‌గా మత్తు పదార్థాల దందా" అనే శీర్షికతో సోమవారం నవతెలంగాణ దిన పత్రికలో కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. కథనానికి స్పందించిన ఎక్సైజ్ శాఖ అధికారులు బుధవారం భిక్కనూరు మండలంలో ఎక్సైజ్ సీఐ మధుసూదన్ రావు, ఎస్సై దీపిక ఆధ్వర్యంలో టీ షాప్, పాన్ కోకాలను ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. గుట్టు చప్పుడు కాకుండా మత్తు పదార్థాలను విక్రయిస్తున్నారా..? లేదా టీ పదార్థాలలో కలుపుతున్నారా అన్న విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా మత్తు పదార్థాలను విక్రయించిన, పదార్థాలు, తిను బండారాలు, పానీయాలలో కలిపిన శాఖా పరమైన చర్యలు తప్పవని నిర్వాహకులకు హెచ్చరించారు. కాగా అసలు దుకాణాలను తనిఖీ చేయకుండానే వెళ్లిపోయారని ఆరోపణలు వ్యక్తమైయ్యాయి. అనంతరం రామేశ్వర్‌పల్లి గ్రామంలో కల్లు దుకాణాన్ని తనిఖీ నిర్వహించి శాంపిల్ సేకరించి ల్యాబ్‌కు పంపించినట్టు తెలిపారు. ఈ తనిఖీలలో ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ తనిఖీ

- అగ్నిప్రమాదంపై ఆరా

నవతెలంగాణ-కామారెడ్డి



సబ్‌స్టేషన్‌ను సందర్శించిన ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ అశోక్

జిల్లా కేంద్రంలో సిరిసిల్ల రోడ్‌లో దగ్ధమైన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ అశోక్ కుమార్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవర్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంపై అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంత అగ్ని ప్రమాదం జరిగినా గంట 30 నిమిషలలో విద్యుత్‌ను అన్ని ప్రాంతాలకు పునరిద్దరించడంపై సిబ్బందిని అభినందించారు. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌లు సిఎండి ఆదేశాలతో అలాట్ చేశామని తెలిపారు. ఇకముందు ఇలాంటి ప్రమాదలు జరగకుండా సబ్‌స్టేషన్‌లో సూచనలు ఇచ్చి యద్ధ ప్రాతిపదికన, త్వరతగతిన మరమ్మతులు చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్.శ్రవణ్, డిఇఇ కళ్యాణ్ చెక్రవర్తి, డిఇఇ టెక్ ప్రభాకర్, డిఇఇ, ఎమ్మార్టీ ఎంఆర్‌టి కే.నాగరాజు, ఈఈ సివిల్ కే. స్వామి, ఏడిఈ, డి.కిరణ్ చైతన్య, ఏడిఈ హెచ్టీ వి.సతీష్, ఏడిఈ ప్రొటెక్షన్ కే.జైరాజ్, ఏడిఈ చంద్రకాంత్‌రావు, ఏఈలు రంజిత్, వి.ప్రదీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆస్తికోసం తమ్ముడిని హత్య చేయించిన అన్న

- కేసు ఛేదించి వివరాలను వెల్లడించిన ఏఎస్పీ చైతన్య రెడ్డి



నిందితులను అరెస్టు చేసి వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ చైతన్యరెడ్డి

నవతెలంగాణ-కామారెడ్డి

ఆస్తికోసం సొంత తమ్ముడిని ఓ అన్న హత్య చేయించాడు. ఈనెల 19వ తేదీనా రామారెడ్డి పిఎస్ పరిధిలోని అన్నారం గ్రామంలో వ్యక్తి హత్యకు గురైన కేసును పోలీసులు ఛేదించారు. కేసు వివరాలను ఏఎస్పీ చైతన్యరెడ్డి బుధవారం వెల్లడించారు. కామారెడ్డిలోని రూరల్ సీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

అన్నారం గ్రామానికి చెందిన పొక్కిలి రవి (41)ని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసినట్టు కుటుంబీకులు తెలపగా.. కేసు నమోదు చేశారు. ఈ కేసులో కామారెడ్డి ఎస్పీ ఉత్తర్వుల మేరకు, ఏఎస్పి కామారెడ్డి టీమ్ ను ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతంగా చేసి అయిదుగురు నిందితులను పట్టుకొని విచారించగా వారు చేసిన నేరమును ఒప్పుకున్నారు. మృతుని అన్న పొక్కిలి కిష్టయ్య భూ తగదాల విషయంలో కిరాయి హంతకులను తీసుకొని హత్య చేసినట్లు నిందితులు విచారణలో అంగీకరించినట్టు తెలిపారు. అట్టి అయిదుగురు నిందితులను బుధవారం అరెస్టు చేసి వారి వద్ద నుండి ఒక సుత్తె, ఒక కర్ర, రెండు మోటార్ సైకల్ లు, ఒక గొలుసు, 5 ఫోన్ లు 15వేల రూపాయలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

నిందితుల వివరములు: రామారెడ్డి మండలం, అన్నారం గ్రామానికి చెందిన మృతుని అన్న పొక్కిలి కిష్టయ్య , అదే గ్రామానికి చెందిన పొక్కిలి కిషన్, కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందిన షేక్ ఆఫీజ్, మెదక్ జిల్లా రామాయంపట మండలం ఝాన్సిలింగాపూర్ గ్రామం, ప్రస్తుత నివాసం దోమకొండకు చెందిన (చాకలి) నర్సోల్ల రాకేశ్, అన్నారం గ్రామానికి చెందిన పొక్కిలి సత్తెవ్వ నిందితులనీ తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో పాల్గొని మర్డర్ కేసుని ఛేదించిన కామారెడ్డి రూరల్ సి.ఐ. ఏస్.రామన్, రామారెడ్డి ఎస్సై వై.నరేష్, ఏ ఎస్ కే.రవీందర్ , క్రైమ్ టీం సిబ్బంది రవికిరణ్, సాయిలు, రాజు, బి. రమేశ్ లను జిల్లా ఎస్పీ, కామారెడ్డి సబ్ డివిజనల్ పోలీసు అధికారి చైతన్య రెడ్డి అభినందించారు.

తాగునీటి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం

ఎంపీడీవో లక్ష్మి కాంత్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్



నల్లాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో

మండలంలోని బుదవారం నాడు చావని తండాలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్న ఎంపీడీఓ తండాలోని ఓ కాలని వాసులకు నీటి సమస్య తీవ్రంగా ఉందని తెలపడంతో భగీరథ నల్లాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలని వసూలు మాట్లాడుతూ గత సంవత్సరం నుండి తమ కాలనీకి నీటి సమస్య తీవ్రంగా ఉందని, ఒక గ్లాసు నీళ్లు కూడా నల్లలో నీళ్లు రావడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. పంచాయతీ రాజ్ అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని అన్నారు. దీంతో ఎవ్వరికీ చెప్పులో అర్ధం కావడం లేదని దీంతో గ్రామ సభలో మీ దృష్టికి తీసుకొచ్చినట్లు ఎంపీడీఓ తో మొరపెట్టుకున్నారు. నీళ్ల ట్యాంక్ నుండి తండాలో సరఫరా అయ్యే మిషన్ భగీరథ పైపులైన్ లో ఎక్కడ సమస్య ఉందో చూసి మీ కాలని వాసులకు నీటి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఎంపీడీఓ కాలని వాసులకు భరోసా ఇచ్చారు.

నిబంధనల ప్రకారం ఫైళ్లు నిర్వహించాలి

- సత్య వొకేషనల్ జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఇంటర్ విద్య అధికారి

నవతెలంగాణ-నిజామబాద్ సిటీ



విద్యార్థుల ప్రాక్టికల్స్ పరిశీలిస్తున్న డీఐఈవో

ఇంటర్ బోర్డు రూపొందించిన నియమ నిబంధనల ప్రకారం ఫైళ్ళ నిర్వహణ, కళాశాల నిర్వహణ చేపట్టాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ ఆదేశించారు. నిజామాబాద్ పట్టణంలోని సత్య వొకేషనల్ ప్రైవేటు జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమాలపూడి రవికుమార్ బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని తరగతి గదులను పరిసరాలను పరిశీలించారు. కళాశాల కార్యాలయం సిబ్బంది కళాశాల యాజమాన్యంతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు కార్యాలయ రిజిస్టర్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలు దొర్లకుండా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా ప్రతి అంశంపై శ్రద్ధ వహించాలని అన్నారు. విద్యార్థుల డేటాను సరిచేసుకునేందుకు సబ్జెక్టులు మార్చుకునేందుకు, ఫోటో సంతకము తప్పిదం సరిదిద్దుకోవడానికి ఇంటర్ బోర్డు మరో అవకాశం ఇచ్చిందని, డేటాను సరి చేసి కంప్యూటర్లలో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు. ప్రయోగ పరీక్షలకు సంబంధించి అన్ని పరికరాలను, కంప్యూటర్ల ను సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు పై దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు నిబంధనలను అతిక్రమించిన ఏ కళాశాలపై అయిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ హెచ్చరించారు. కళాశాల ఆవరణ తో పాటు, తరగతి గదులను, ప్రయోగశాలలను, కనీసం అవసరాల కల్పన పై పర్యవేక్షణ తనిఖీ చేశారు. నియమ నిబంధనల ప్రకారం ఫైళ్ళ నిర్వహణ, పాలనాపరమైన అను మతులు, పరీక్ష ఫీజుల వసూలు, ఇతర అన్ని రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్, సిబ్బంది, అధ్యాపకులు హాజరయ్యారు.

రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞగా చదివించాలి

- సీఎంకు లక్ష ఉత్తరాలు : ధర్మసమాజ్ పార్టీ

నవతెలంగాణ-కామారెడ్డి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ధర్మసమాజ్ పార్టీ పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లక్ష ఉత్తరాలు రాసినట్టు జిల్లా కన్వీనర్ బోలెశ్వర్ తెలిపారు. బుధవారం ధర్మ సమాజ్ పార్టీ, తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యాధికార సాధన జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రికి 3 డిమాండ్లతో కూడిన ఉత్తరాన్ని పోస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏవోకు విజ్ఞాపన పత్రం అందజేసినట్టు తెలిపారు. భారతదేశ సమస్తాన్ని అధిశాసన రూపంలో నడిపించే సుప్రీం పవర్ భారత రాజ్యాంగం అందరికీ తెలిసిన విషయమే, అందుకని భారత గణతంత్ర దినోత్సవం - భారత రాజ్యాంగ అమలు దినం ఐన రిపబ్లిక్ డే 26న జాతీయ జెండా వద్ద భారత రాజ్యాంగ గ్రంథాన్ని, దాని రూపశిల్పి డా.అంబేద్కర్ చిత్రపటాన్ని అక్కడ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతిరోజూ విద్యా సంస్థలలో విద్యార్థులు చదివే ప్రార్థనలా భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞగా చదివించేలాగ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ సంస్థలను, ప్రభుత్వేతర సంస్థలను కూడా ఆదేశించాలని డిమాండ్ చేస్తూ లేఖను రాస్తున్నామన్నారు. త్వరగా జీవోను అమలు చేసేలా కృషి చేయాలని ఆశిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు అరవింద్, పర్శరాములు, ప్రభాకర్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

జాబితాలో పేర్లు రానివారు దరఖాస్తులు చేసుకోండి

అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి



గ్రామ సభ జాబితాలో పేర్లు రానివారు ఇపుడు దరఖాస్తులు సమర్పించవచ్చని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ అన్నారు. బుధవారం మండలంలోని షాబ్దిపూర్, సదాశివనగర్ మండలం తిరుమన్పల్లి గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు కోసం ప్రజాపాలన దరఖాస్తు చేసుకొని పేరు రానివారు ప్రస్తుతం ఏర్పాటు చేసిన కౌంటర్లో దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన ప్రతీ పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అదేవిధంగా లబ్దుచేకూర్చడం జరుగుతుందన్నారు. ఈ గ్రామ సభల్లో తహసీల్దార్ జనార్దన్, సదాశివనగర్ తహసీల్దార్ గంగా సాగర్, ఆయా మండలాల ఎంపీడీఓ లు, వ్యవసాయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నాటు కోళ్ల యూనిట్లు సందర్శించిన ఐకెపి అధికారులు

నవతెలంగాణ-గాంధారి



కోళ్ల పెంపకాన్ని పరిశీలిస్తున్న అధికారులు

గాంధారి మండలంలోని జువ్వాడి గ్రామంలో నాటు కోళ్ల మదర్ యూనిట్‌ను ఐకెపి పిడి సురేందర్ సందర్శించారు. అనంతరం మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ ఫిష్ ఫ్రై సందర్శించి నిర్వాహకులతకు మెళుకువల సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రమేష్ బాబు, ఏపిఎం గంగారాజు, సీసీలు కాసర్ల రాజు, కాంతారెడ్డి, గ్రామ సంఘం అధ్యరాణ దేమే లక్ష్మి , వివిధ సంఘాల నాయకులు వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌విడుదల చేయకుంటే కాలేజీలు బంద్ చేస్తాం

- టీయూ వీసీకి కళాశాలల యాజమాన్యాల వినతి



వినతిపత్రం అందజేస్తున్న ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

బకాయిపడ్డ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోతే కాలేజీలను నిరవధికంగా బంద్ చేస్తామని కళాశాలల యాజమాన్యాలు తెలంగాణ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ వద్ద ఆచార్య యాదగిరిరావుకు మొరపెట్టుకున్నాయి. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని టీయూ పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు బుధవారం యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మూడు సంవత్సరాలుగా బకాయి పడ్డ ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులను విడుదల చెయ్యకపోతే కాలేజీల నిర్వహణ తమతో అవ్వడం లేదని కళాశాలల యాజమాన్యాలు పేర్కొన్నాయి. వేల మంది విద్యార్థులకు ఉచితంగా చదువు చెప్పిన తమకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చెయ్యకుండా ప్రభుత్వం జాప్యం చెయ్యడం న్యాయం కాదని అన్నారు. గత సంవత్సర కాలం నుండి సిబ్బంది జీతభత్యాలు కూడ చెల్లించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. భవనాల అద్దెలు కూడ చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని వీసీకి విన్నవించారు. కార్యక్రమంలో ప్రైవేటు డిగ్రీ కళాశాలల అసోసియేషన్ అధ్యక్షులు హరిప్రసాద్, కార్యదర్శి సంజీవ్, మారయ్య గౌడ్, శంకర్, నరాల సుధాకర్, జైపాల్ రెడ్డి, బాలాజీ, గిరి, శ్రీనివాస్, సుజన్ రెడ్డి, శ్రీమతి మలేహా, దుష్యంత్, రమణ, శ్రీనివాస్ రెడ్డి, శివాజీ, నవీన్, హరికష్ణ సాయిబాబ తదితరులు పాల్గొన్నారు.

వేతనం పెంచకపోగా ఉన్న జీతంపైనే కోతలా..?

- వేతనాలు పెంచాలని టోల్ ప్లాజా సిబ్బంది ధర్నా



ధర్నా చేపట్టిన కార్మికులు, సిబ్బంది

నవతెలంగాణ-భిక్కనూర్

వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి జిల్లా భిక్కనూర్ టోల్ ప్లాజా వద్ద ప్లాజా కార్మికులు, సిబ్బంది బుధవారం ధర్నా నిర్వహించారు. జనవరి 30న టెండర్ ముగియనుడంటతో టిబిఆర్ కంపెనీ వారు 20 సంవత్సరాల కాంట్రాక్టు తీసుకున్నట్టు తెలిపారు. 9 సంవత్సరాల నుంచి టోల్‌ప్లాజా వద్ద ఉద్యోగాలు కొనసాగిస్తూ జీవనం గడుపుతున్నా మని, ఉన్న జీతమే సరిపోకపోగా.. ప్రస్తుతం నాలుగు వేలు తగ్గించారని దీంతో ధర్నా నిర్వహించినట్టు తెలిపారు. టోల్ ప్లాజా కార్మికులకు అందరికీ కనీస వేతనం, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. టీబీఆర్ యాజమాన్యాం స్పందించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని స్పష్టంచేశారు. కార్యక్రమంలో టోల్ ప్లాజా సిబ్బంది, పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

1282 ఉత్సవాల జయంతి సందర్భంగా శబ్ద తరంగిణి సంస్థ సరస్వతి నగర్ కార్యాలయంలో నేతాజి చిత్రపటానికి పూల మాల వేసి బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంనికి సేర్ల దయానంద్ విశ్రాంత ఉద్యోగులు అధ్యక్షత వహించారు. జయంతి ఉన్న వ్యక్తి మరణంలేని వ్యక్తి సుబాష్ చంద్ర బోస్ మాత్రమేనని తెలిపారు. జై హింద్ నినాదంతో భారతీయులలో దేశ భక్తిని పెంపొందించిన మహనీయుడు అని తెలిపారు. స్వాతంత్ర్య సమరంతో అగ్రగన్యుడు, అలుపెరుగని ఓటమిలేని పోరాట యోదుడు అని అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన గురువారెడ్డి తన సందేశంతో మీరక్తాన్ని ధారపోయండి మీకు స్వాతంత్యాన్ని ఇస్తాను అని సుభాష్ చంద్రబోస్ చెప్పారని తెలిపారు. కార్యక్రమంలో గోవర్ధన్ గౌడ్, తొగర్ల సురేష్, ప్రవీణ్కులమార్, అడెపు లింబాద్రి, బాబురావు, దయానంద్,భాస్కర్, శ్రీకాంత్, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మోహన్ భగవత్‌పై చర్యలు తీసుకోవాలి

- ఎస్సైకి ఎన్ఎస్‌యుఐ వినతి

నవతెలంగాణ - భీంగల్ రూరల్

మోహన్ భగవత్‌పై చర్యలు తీసుకోవాలని ఎన్ ఎస్ యు ఐ తెలంగాణ విద్యార్థి నాయకుల డిమాండ్ చేశారు. బుధవారం ఆయనపై ఎస్ఐ మహేష్‌కు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ రెహమాన్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలను అవమానిస్తూ, దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తూ రామ మందిర ప్రతిష్ఠాపన సమయంలోనే భారతదేశం"నిజమైన స్వాతంత్ర్యం"సాధించిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పేర్కొన్నారని అన్నారు. సంఘ్ యొక్క పునర్నిర్మాణ చర్యలు లేకుండా ఆదివాసీలు "దేశ వ్యతిరేకులు"అనే ఆయన వ్యాఖ్యలు వారి గౌరవంపై దాడి చేస్తాయని, మత అసహనాన్ని ప్రోత్సహిస్తాయని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు విజయ్, విజయ్‌రత్న, వెంకీ, రుచిత కుమార్ భార్గవ్ రాజ్, తిరుమల వరుణ్, నిశాంత్, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటాం

- ఎంపీ అర్వింద్ ధర్మపురి



చెక్కులు అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటానని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి అన్నారు. బుధవారం నిజామాబాద్ లోని ఆయన కార్యాలయంలో బూత్ స్థాయి కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా పార్లమెంట్ పరిధిలోని 33 మంది బూత్ స్థాయి కార్యకర్తలకు 13.65 లక్షల చెక్కులను అసెంబ్లీ కన్వీనర్లు, మండలాల అధ్యక్షుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ చనిపోయిన, వివాహమైన, నూతన గృహప్రవేశం, హాస్పిటల్ బిల్లులు తదితర కేసులకు తన ఫౌండేషన్ ద్వారా కార్యకర్తలకు తగిన సహాయం చేస్తానన్నారు. కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్లు, మండలాల అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, ఎంపీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ వయసు పెంచే ఆలోచన విరమించుకోవాలి

- డిటిఎఫ్



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డిటిఎఫ్ సభ్యులు

నవతెలంగాణ - భీంగల్ రూరల్

మండలంలోని బెజ్జోర, ముచ్కూర్, పీప్రీ, బాచన్ పల్లి, పల్లికొండ తదితర పాఠశాలల్లో డీటీఎఫ్ వాల్ క్యాలెండరు, టేబుల్ క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) భీంగల్ శాఖ అధ్యక్షులు జాన్ విల్సన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయస్సు 61 సంవత్సరాల నుండి 63 సంవత్సరాలు పెంపు విషయంపై ప్రభుత్వా నికి ఆలోచన ఉంటే వెంటనే విరమించుకోవాలని కోరారు. ఈ విషయంపై గత కొన్ని రోజులలో వివిధ పత్రికలలో, టీవీ మాధ్యమాల్లో, సోషల్ మీడియాలలో వార్తలు వస్తున్నాయని వారు పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 58 నుండి 61 సంవత్సరాలకు పెంచడం ద్వారానే అనేకమంది నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని, వేలాది మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్ అవకాశాలు దెబ్బ తిన్నాయని తెలిపారు. వయసు రీత్యా ఉద్యోగులకు అనారోగ్య సమస్యలు, పనిలో మందకొడితనం లాంటి అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయని ౦ అన్నారు. ఇలాంటి సమస్యలను సరిదిద్దాల్సింది పోయి మళ్ళీ ఉద్యోగ విరమణ వయసు పెంపు సరికాదన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఇవ్వాల్సిన వివిధ చెల్లింపుల భారం తగ్గించుకోవడం తదితర కారణాలతో ఈ నిర్ణయం తీసుకుంటే ఇది భవిష్యత్ తరాలకు గొడ్డలి పెట్టని విల్సన్ అభిప్రాయపడ్డారు. పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని అన్నారు. అనంతరం భీంగల్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి గట్టు ఈశ్వర్ మాట్లాడుతూ.. నాలుగు విడతల పెండింగ్లో ఉన్న డి ఏ లు విడుదల చేయాలని, రెండు సంవత్సరాల క్రితం వేసిన పిఆర్సి కమిటీ రిపోర్ట్ తెప్పించి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కాలయాపన చేయకుండా తక్షణమే పిఆర్సి అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హఫీజ్, రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని రెండవ పోలీస్ స్టేషన్ పరిధిలోగల పెద్ద బజార్ చౌరస్తాలో ట్రాఫిక్‌పై అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. రెండవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ యాసిర్ అరాఫత్, పోలీస్ సిబ్బంది స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోడ్డుపై ట్రాఫిక్ జాం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలపై ప్రజలకు సూచించారు. తప్పనిసరిగా వాహనాలను వాహనదారులు నడిపేటప్పుడు వాహనాలకు సంబంధించిన పేపర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులో మాజీ కార్పొరేటర్ పేరు





కంఠేశ్వర్ : మాట్లాడుతున్న స్రవంతిరెడ్డి.. పేర్లు చూసుకుంటున్న ప్రజలు



మాక్లూర్ మండలంలో..



డిచ్‌పల్లి మండలంలో..

- ఇటుకల గోడ, రేకుల కప్పు ఉందని ఇల్లు సాంక్షన్
- అధికారులను నిలదీసిన స్థానిక ప్రజలు సర్వే తప్పుల తడక
- ఇందిరమ్మ ఇండ్లలో నా పేరు రావడం ఇది ఎవరి లోపం? : బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ విశాలనీ రెడ్డి

నవతెలంగాణ-విలేకరుల బృందం

కంఠేశ్వర్: నిజామాబాద్ నగరంలోని 43వ డివిజన్ ప్రజాపాలనలో భాగంగా జరుగుతున్న వార్డు సభ రచ్చరచ్చ అయింది. రైతుభరోసా, కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం నగరంలోని పాత అంబేద్కర్ భవన్‌లో బుధవారం 43వ డివిజన్ వార్డు సభలో ప్రజలు అధికారులను నిలదీశారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటి జాబితాలో స్థానిక మాజీ డివిజన్ కార్పొరేటర్ విశాలినిరెడ్డి పేరును 106 సీరియల్ నంబర్ లో పేర్కొనడం పట్ల ప్రజలు మండిపడ్డారు. ఇది వరకు రెండుసార్లు కార్పొరేటర్‌గా, ఆమె భర్త చామకూర ప్రభాకర్ రెడ్డి కొన్ని నెలల క్రితం వరకు నూడా చైర్మన్‌గా పని చేశారు. వారిని ఇందిరమ్మ ఇండ్లకు లబ్దిదారుగా చేర్చడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారిని ఏ విధంగా అర్హులుగా చేస్తారని మండిపడ్డారు. ఇండ్లు లేని పేదలు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేస్తే వారి జాబితా లేదని, తప్పులు ఉన్నాయని సర్వేలో చెబుతున్న అధికారులు ధనికులకు, రాజకీయ నాయకులకు, సొంత భవనాలు కలిగిన వారికి, వ్యాపారం చేసే వారికి అర్హుల జాబితాలో ఎలా చేరుస్తారని అధికారులను నిలదీశారు. విషయం తెలిసిన స్థానిక కార్పొరేటర్, ఇందిరమ్మ ఇళ్ళ కమిటీ డివిజన్ చైర్మన్ స్రవంతిరెడ్డి అక్కడికి చేరుకుని అధికారుల తీరుపై మండిపడ్డారు. అధికారులు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులు చెత్తబుట్టపాలు చేశారని మండిపడ్డారు. అనర్హులను ఏ విధంగా జాబితాలో చేర్చారని సర్వే అంతా బూటకమని అన్నారు. సర్వే అంతా కాంగ్రెస్ నాయకుల కనుసన్నుల్లో జరిగిందని, అర్హులను వదిలేసి కాంగ్రెస్ కార్యకర్తలకు, వారి సానుభూతిపరులకే ఇచ్చారనడానికి మాజీ కార్పొరేటర్ పేరు జాబితాలో ఉండడమే నిదర్శనమన్నారు. తక్షణం అధికారులు అర్హుల జాబితాను పున:పరిశీలన చేయాలని డిమాండ్ చేశారు.

కంఠేశ్వర్: ఈ మధ్యకాలంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరిగేటపుడు సర్వే సిబ్బంది మా ఇంటికి వచ్చినపుడు ఇందిరమ్మ ఇళ్లు నాకు వద్దని తిప్పి పంపించాం కానీ ఇందులో నా పేరిట ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైనట్టు చెబుతున్నారని, ఇందిరమ్మ ఇండ్లలో నా పేరు రావడం ఇది ఎవరి తప్పు అని విశాలిని రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన కొత్తలో తెలంగాణ ఉద్యమ కారులు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోవాలని, వారికి 250గజాల ఇంటి స్థలంతో పాటు వారికి పెన్షన్ కూడా ఇస్తానని చెప్పారని పేర్కొన్నారు. ఈ సందర్భంలో చామకూర విశాలిని రెడ్డిగా తెలంగాణ ఉద్యమకాలంలో పోలీసు కేసులు కూడా అయ్యాయి కాబట్టి ఒక తెలంగాణ ఉద్యమ కారిణిగా ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నానని, నాకు వద్దని తిప్పి పంపించిన పేరు రావడం ఎవరి తప్పు అని అడిగారు.

అర్హులను గుర్తించాలి

మాక్లూర్: ప్రభుత్వం అందించే పథకాలకు అర్హులైన వారిని ఎపిక చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ శంకేత్ కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని గుంజీలు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో వారు పాల్గొని మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రజాపాలన దరఖాస్తు ఆధారంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వినయ్, సింగిల్ విండో చైర్మన్ బుర్రోళ్ల అశోక్, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఏర్గట్ల: ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎల్పీఓ శివ కృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని తడపాకల్, గుమ్మిర్యాల్, నాగేంద్ర నగర్ గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, రైతు భరోసా పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పేర్లను అధికారులు చదివి వినిపించారు. ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ శివ చరణ్, డిప్యూటీ తహసీల్దార్ విష్ణు వర్ధన్, పంచాయతీ కార్యదర్శులు రాకేష్, రామకృష్ణ, స్వప్న పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ కి కట్టుబడి ఉన్నారని, దానిలో భాగంగానే ఈ నెల 26న నాలుగు పథకాలను అమలు చేస్తుందని, ఇదే కాకుండా మిగిలిన హామీలను అమలు చేసి తీరుతుందని కాంగ్రెస్ పార్టీ ఇందల్ వాయి మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్ అన్నారు. ప్రజా పాలనలో భాగంగా రెండవ రోజు మండలంలోని మేంట్రాజ్ పల్లి, సుద్ద పల్లి, ఇందల్ వాయి మండలంలోని ఇందల్ వాయి, సంస్థాన్ సిర్నపల్లిలో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ గౌడ్, తదితరులు మాట్లాడుతూ.. ఇప్పటి వరకు అయా పథకాలు రాని వారు గ్రామసభలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని,రాని వారు ఏలాంటి అపోహలు పడవద్దని సూచించారు.ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి అదికారులు గ్రామస్తులకు వివరించారు. సమావేశంలో మండల ప్రత్యేక అధికారి యోహన్, ఎంపిడిఓ లు అనంతరావు, శ్రీనివాస్ గౌడ్, తహసిల్దార్లు ప్రభాకర్, వెంకట్ రావు, ఎంపిఓ రాజ్ కాంత్ రావు, గ్రేడ్ వన్ కార్యదర్శి నిట్టు కిషన్ రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు శ్రావణ్ కుమార్,కవిత ,వేముల దివ్యా, జయశ్రీ, అశ్వంత్, అశోక్, భారత్, నరేష్, రజని, పాండు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీ కాంత్ కుమార్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మోహన్, శ్రీకాంత్, సోసైటి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఏపీవో మంజుల, ఏఈఓ వంశీకృష్ణ, కారోబార్ షేక్ అసిఫోద్దిన్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

గందరగోళం మధ్య గ్రామసభలు

- లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేకపోవడంతో నిలదీస్తున్న ప్రజలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న ప్రజాపాలన గ్రామసభలు గందరగోళం మధ్యే కొనసాగుతున్నాయి. మండలంలో రెండవ రోజు బుధవారం హాసకొత్తూర్, ఉప్లూర్, రాజరాజేశ్వరి నగర్, బషీరాబాద్, ఈనాయత్ నగర్, దొమ్మరి చౌడు తండా గ్రామపంచాయతీలో గ్రామసభలో జరిగాయి. గ్రామసభల్లో అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుబంధు, రేషన్ కార్డుల పథకాలకు అర్హుల పేర్లను సభలో చదివి వినిపించారు. అధికారం వెల్లడించిన జాబితాలో తమ పేర్లు లేకపోవడంతో పలువురు అధికారులను నిలదీశారు. అర్హులైన ప్రజలు మళ్ళీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించడంతో, ఎన్నిసార్లు దరఖాస్తులు చేసుకోవాలని ప్రజలు అధికారులపై మండిపడ్డారు.

హసకొత్తూర్‌లో గ్రామానికి మంజూరైన ఇండ్ల గురించి ప్రశ్నించారు. అర్హుల జాబితాను వెల్లడించకుండా, దరఖాస్తు చేసుకున్న అందరి పేర్లు చదవడం ఏంటని నిలదీశారు. గత ప్రభుత్వం ఇచ్చిన రైతుబంధు ఈ సంవత్సరం 150 ఎకరాలకు సాగు లేని భూములకు ఇవ్వడం లేదని అధికారులు స్పష్టం చేయడంతో ఆ రైతులు పెద్ద ఎత్తున అధికారులతో వాగ్వాదానికి దిగారు. అన్ని గ్రామాల్లో గ్రామసభలు తూతు మంత్రంగానే కొనసాగాయి. కార్యక్రమంలో ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్, తహసిల్దార్ ఆంజనేయులు, మండల పంచాయతీ అధికారి సదాశివ్, ఈజీఎస్ ఏపీవో విద్యానంద్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శరత్, మండల వ్యవసాయ అధికారిని రాజశ్రీ, పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి టీచర్స్, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆయా పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

గ్రామ సభల్లో అల్లర్లు చేయించాలనుకోవడం

ప్రశాంత్ రెడ్డి పిరికితనానికి నిదర్శనం

- రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్, డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్

కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెల 26 నుండి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేస్తున్న సందర్భంలో బాల్కొండ శాసనసభ్యులు ప్రశాంత్ రెడ్డి తన కార్యకర్తలతో గ్రామసభల్లో అల్లర్లు సృష్టించే ప్రయత్నం చేయించాలనుకోవడం ఆయన పిరికి తనానికి నిదర్శనమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. నిజమైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో చేర్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తల పైన ఉందన్నారు. బాల్కొండ శాసనసభ్యులు ప్రశాంత్ రెడ్డి ప్రజల మధ్యకు రాకుండా నాయకత్వం వహించకుండా పక్కన దాక్కొని కార్యకర్తలను ముందుకు పంపి పది సంవత్సరాల బీఆర్ఎస్ చేసిన పాపాలు బయటపడకుండా గ్రామ సభల్లో అల్లర్లు చేయించే ప్రయత్నం చూస్తుంటే ప్రశాంత్ రెడ్డి పిరికితనం బయటపడుతుందని దుయ్యబట్టారు. అందరం కలిసి అర్హులైన పేదవారికి పథకాలు అందించే కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. గతంలో బీఆర్ఎస్ కార్యకర్తలు పైసలు తీసుకొని ప్రశాంత్ రెడ్డి వద్దకు తీసుకువచ్చిన వారికే సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మీ చెక్కులు వచ్చేవని, కానీ కాంగ్రెస్‌ది అలాంటి పరిస్థితి కాదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పదేళ్లలో ఇస్తామని చెప్పి ఇవ్వకుండా ఆపిన పథకాలు ఎన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో చేసిన పథకాల అమలు ఎంతో ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ఇవన్నీ తెలుసుకోవడానికి బీఆర్ఎస్ కార్యకర్తలు గ్రామసభల్లోకి రావాలని ఆహ్వానిస్తున్నామని అన్నారు. ప్రశాంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన ఉంటే గ్రామసభల్లోకి రావాలని, వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని హితవు పలికారు. గ్రామ సభల్లో అల్లర్లు చేయించాలని కార్యకర్తలను రెచ్చగొట్టడం ప్రశాంత్ రెడ్డికి మంచిది కాదని మానాల మోహన్ రెడ్డి హితవు పలికారు.



మాట్లాడుతున్న మానాల మోహన్‌రెడ్డి

జాతీయ అవార్డు గ్రహీతకు సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

జాతీయ అవార్డు గ్రహీత పట్వారి తులసీ కుమార్‌ను పూలమాల శాలువాతో రాంనగర్ రామాలయ కమిటీ అధ్యక్షులు కొక్కుల లింగం గౌరవ అధ్యక్షులు గంగమోహన్ చేతులమీదుగా బుధవారం రామాలయంలో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గంగమోహన్ చక్రు మాట్లాడుతూ.. జాతీయ అవార్డు గ్రహీత మా రామ్ నగర్ కాలనీ వాసులు కావడం గర్వకారణమని, ఇటువంటి సేవలు నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని ఎళ్లవేళలా వారికి మా సహకారం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి గుద్దేటి రమేష్ గౌరవ సభ్యులు ఆనంద్ నర్సయ్య , లింబాగిరి సామి, పోహర్ శేఖర్, గొనే సుదర్శన్ సుద్దాల శ్రీను, కోటగిరి గంగాధర్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

నవతెలంగాణ-భీంగల్‌రూరల్

భీంగల్ మండల కేంద్రంలోగల అల్ప సంఖ్యాక గురుకుల పాఠశాల, కళాశాలలో 2025- 26 సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఐదవ తరగతి నందు 60 మైనారిటీ సీట్లు, 20 నాన్ మైనారిటీ సీట్లు కలవని తెలిపారు. ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని ఆ పాఠశాల యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇవే కాకుండా అరవ తరగతి నుండి 8వ తరగతి వరకు కొన్ని మిగిలిపోయిన ఉన్నాయని, వాటికి అప్లై చేసుకోవాలని కోరారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపిసికి గాను చెరో 30 మైనారిటీ సీట్లు, చెరో 10 నాన్ మైనారిటీ సీట్లకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని తెలిపారు.

గుండెపోటుతో జర్నలిస్టు మృతి బాధాకరం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ వెలుగు దిన పత్రికలు సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తున్న లక్ష్మీనారాయణ గుండెపోటు తో మరణించడం చాలా బాధాకరమని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డు గంగాధర్ అన్నారు. పేద ప్రజల కోసం. అనేక. సమస్యలపై వార్తలు రాసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పేద ప్రజల సమస్యలు తీర్చిన వ్యక్తి చనిపోయారని తెలిపారు వారి కుటుంబ సభ్యులకు ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గం తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని అన్నారు.

పాన్ షాప్ యజమానికి రెండు రోజుల జైలు శిక్ష

- అర్ధరాత్రి వరకు షాప్ తెరిచినందుకు

నవతెలంగాణ-కంఠేశ్వర్

అర్ధరాత్రి వరకు షాప్ తెరిచినందుకు పాన్ షాప్ యజమానికి రెండు రోజులు జైలు శిక్ష పడిందని ఒకటవ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి బుధవారం తెలిపారు. ఎస్ హెచ్ వో రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం... నిజామాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పాన్ షాప్ యజమాని ఖిల్లారోడ్‌కు చెందిన సయ్యద్ మోసిన్ అర్ధరాత్రి వరకు షాప్ నడిపినందున రెండు రోజుల జైలు శిక్ష న్యాయస్థానం విధించిందని ఎస్‌హెచ్‌వో తెలిపారు.

కాంగ్రెస్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన సిపిఎంఎల్ ప్రజాపంథా నాయకులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని మనోహర్‌బాద్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బాలయ్య తల్లి ఇటీవల మరణించడంతో సిపిఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ బుధవారం పరామర్శించారు. కార్యక్రమంలో దేవారం, ముత్తెన్న, మాల మహానాడు నాయకులు రొడ్డ సాయన్న తదితరులు ఉన్నారు.

మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరికి రెండురోజుల జైలు శిక్ష

నవతెలంగాణ-కంఠేశ్వర్

మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులకు రెండు రోజు జైలు శిక్ష పడిందని ఒకటవ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి బుధవారం తెలిపారు. ఎస్ హెచ్ ఓ రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం గాంధీ చౌక్‌లో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వన్‌టౌన్ బి.రఘుపతి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తి బాన్సువాడ మండలం కామారెడ్డి జిల్లాకు చెందిన శంకర్ అత్యధికంగా మద్యం సేవించినట్లుగా తేలిందని తెలిపారు. బెల్కొని గ్రామం నాందేడ్ కు చెందిన రాజేష్ సాహెబ్రావ్ వాహనం నడిపించిన వ్యక్తి అత్యధిక మోతాదు వచ్చిందన్నార. . శంకర్, రాజేష్ సాహెబ్రావ్‌లకు న్యాయస్థానం ముందు హాజరుపరచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఇద్దరికీ రెండు రోజు జైలు శిక్ష పడిందని ఒకటవ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ వో రఘుపతి తెలిపారు. ఇద్దరినీ కోర్టు ఉత్తర్వుల ప్రకారం రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు.

ఫిబ్రవరి 8 ,9, 10 తేదీల్లో హిందీ పరీక్షలు

నవతెలంగాణ-ఆర్మూర్

హైదరాబాద్ హిందీ ప్రచార సభ వారు నిర్వహించే. పరీక్షలు విశారద, భూషన్, విద్వాన్ పరక్షలు వచ్చేనెల 8, 9-10 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని హిందీ ప్రచారకర్త డీజే శాంతి బుధవారం తెలిపారు. కావున ఆసక్తిగల వారు ఈ నెల అనగా ఈనెల 30న చివరి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. 9398479 751 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

30వ సారి రక్తదానం చేసిన యువకుడు



నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన శ్రావణ్ 30వ సారి రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో రక్తం అందుబాటులో లేక బాధపడే వారికి అండగా నిలుస్తున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, రక్తం అత్యవసర సమయంలో అందుబాటులో లేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అలాంటి వారికి యువకులు అండగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని, ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని సూచించారు. తాను ఇప్పటివరకు 30 సార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు.

బంజేపల్లిలో మినీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-మాచారెడ్డి(కామారెడ్డి)

మాచారెడ్డి మండలంలోని బంజేపల్లి గ్రామంలో మినీ హెల్త్ సెంటర్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారనీ కావున సెంటర్‌ను ఏర్పాటు చేయాలని బీఎస్పీ నాయకులు కోరారు. బుధవారం గ్రామ కార్యదర్శికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బంజేపల్లిలో దాదాపు 2000పై జనాభా కలిగి ఉంటుందనీ, ప్రజలందరూ మాచారెడ్డి వెళ్లాలంటే 16 కిలోమీటర్ దూరం ఉంటుందనీ, కాబట్టి ప్రజలందరూ కలిసి మినీ హెల్త్ సెంటర్ మంజూరు చేయించాలని గ్రామపంచాయతీ కార్యదర్శి స్రవంతికి వినతి పత్రాన్ని అందజేసినట్టు తెలిపారు. బహుజ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాలోత్ హరిలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సంజీవ్ నాయక్, గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



గాంధారి: దరఖాస్తులను అందజేస్తున్న గ్రామస్తులు



గ్రామసభ నిర్వహిస్తున్న గ్రామస్తులు



పిట్లం: గ్రామసభలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్



సదాశివనగర్‌లో...

నిరుపేదల సంక్షేమానికే గ్రామసభలు

- పథకాల లబ్ధిదారుల లిస్టులో పేరు రాకుంటే
- మరోసారి దరఖాస్తు చేసుకోవాలి
- గ్రామసభల్లో అధికారుల సూచన

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు బుధవారం నిర్వహించారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో తహసీల్దార్ సతీష్ రెడ్డి పాల్గొని గ్రామ సభను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలలో జాబితాలో పేర్లు లేని అర్హులైన అభ్యర్థులు మళ్లీదరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ సూచించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసగణేష్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వేల్పుల నర్సింలు, పిఎసిఎస్ డైరెక్టర్ పోచయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట : నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకే గ్రామ సభలను ఏర్పాటు చేస్తున్నట్టు డిఆర్‌డిఓపిడి సురేందర్ అన్నారు. బుధవారం మండలంలోని అయ్యాల్లి శెట్టిపల్లి పరమల్ల ఎక్కపల్లి సజనపల్లి మాలవత్ తండా మాలపాటి శెట్టిపల్లి సంగారెడ్డి గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. శెట్టిపల్లి, సంగారెడ్డి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జిల్లా డిఆర్డిఓ పిడి సురేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నటువంటి ఆరు గ్యారెంటీ లాభాలు లబ్ధిదారుల వివరాలను గ్రామ సభలో వెల్లడించారు. పేర్లు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తిరిగి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మార్వో నరేందర్, ఎంపీడీవో నరేష్, వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, ఎంపిఓ మలహరి, ఏపిఎం శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ సంగమేశ్వర్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రత్యేక అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజు గ్రామ సభలు...

జుక్కల్ : రెండవ రోజు గ్రామసభలు గ్రామాలలో కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఎంపీడీవో తాహసీల్దార్, ఎంపీఓ, గ్రామసభలలో పాల్గొని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు. మండలంలోని నాగర్‌గావ్, పెద్ద ఏడ్గి, పడంపల్లి, గ్రామాలలో గ్రామసభలు ప్రారంభించారు. నాగల్‌గావ్, పడంపల్లి గ్రామసభలలో ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు. పెద్ద ఏడిగి గ్రామసభలో మండల స్థాయి అధికారులు, వివిధ గ్రామాల జీపి సెక్రెటరీలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేర్లు లేకుంటే దరఖాస్తు చేసుకోండి

గాంధారి : ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల్లో అర్హుల జాబితాలో పేర్లు లేని అర్హులైన గ్రామసభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారి పరమేష్ తెలిపారు. బుధవారం మండలంలోని ఎంపీటీసీ పరిధిలో గండివెట్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారి పరమేష్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో సంవత్సర కాలంలో నియోజవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరమేశ్వర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు సాయి కుమార్, మాజీ సర్పంచ్ ముమ్మాయి సంజీవ్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు: ఆర్డీవో

ఎల్లారెడ్డి (లింగంపేట్) : అరులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించనున్నట్టు ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో భాగంగా ఎల్లారెడ్డి మండలంలోని అల్మాజిపూర్ గ్రామంలో ప్రజాపాలన సభ కార్యక్రమంలో ఆర్డిఓ ప్రభాకర్, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశానుసారం అర్హులైన లబ్దిదారు లకు పథకాలను అందేలా చూస్తామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను

అర్హులందరికి అందేలా చూడాలి: జిల్లా అడిషనల్ కలెక్టర్

పిట్లం : ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా చూడాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మార్దండ, గోడమేగావ్, గ్రామాలలో నిర్వహిస్తున్న గ్రామసభలతోపాటు మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు లబ్ధిదారులకు అందేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వ మార్గదర్శకాలు కనుగుణంగా లబ్ధిదారులను నియమించనున్నట్టు తెలిపారు.

అనంతరం మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో వంటగది స్టోర్ రూమ్ పరిశీలించారు. కాగా పాఠశాల సిబ్బంది పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావడంతో అట్టి సమస్యలను తొందరలోనే పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో కమలాకర్, ఎంపీఓ బ్రహ్మం, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, గ్రామస్థాయి ప్రభుత్వ ఉద్యోగులు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

చింతల్ పేట్ తండాలో గ్రామసభ

వర్ని : మండలంలోని చింతల్ పేట్, శ్రీనగర్ గ్రామాలలో ప్రజాపాలన గ్రామ సభలు రెండవ రోజు నిర్వహించారు. చందూర్ మండలం లక్ష్మపూర్ గ్రామ సభలు నిర్వహించారు. జనవరి 26 తరువాత అమలు చేసే నాలుగు సంక్షేమ పతకాలకు అర్హులైన లభిద్దిదారులను వివరాలు అధికారులు వెల్లడించారు. పేర్ల ఎంపికలో అవకతవకలు జరిగినవని, మళ్ళీ సరి చేయాలని అధికారులను, పంచాయతీ కార్యదర్శులను ప్రజలు కోరారు. లేని పక్షంలో గ్రామాలలో గొడవలు జరుగుతాయని, గ్రామాలలో మాలో మాకు గొడవ పెట్టడానికె ఈ గ్రామ సభలు ఏర్పాటు చేసినారాని అధికారులను నిలదీశారు. కొన్ని గ్రామలాల్లో దరఖాస్తులు మళ్ళీ తీసుకొన్నారు. ఇలా ఎన్ని సార్లు తెల్ల తీసుకొంటారని అధికారులకు చివాట్లు పెట్టారు. ఈ సభలలో ఎంపీవో మారుతీ, లక్ష్మపూర్ గ్రామంలో ఎంపీడీఓ నీలావతి, పంచాయతీ కార్యదర్శులు నరేందర్, నాయకులు, లభిద్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ : మండలంలోని పోచారం, తలబ్‌తాండ, చావని తండాలో జగన్నాథ్‌పల్లి రెండవ రోజు గ్రామసభను నిర్వహించారు. గ్రామసభలో ఎంపీడీఓ లక్ష్మీకాంతరెడ్డి గ్రామస్తులతో కలిసి గ్రామసభ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలోగ్రామ సభలోఇందిరమ్మ ఇండ్ల, ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల, రైతు భరోసా లబ్ధిదారుల జాబితాలను గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శిలు చదివి వినిపించారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఎవరికైనా రానివారు, మళ్ళీ దరఖాస్తు చేసుకోవలని గ్రామసభలో తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి కాంత్, పంచాయతీ కార్యదర్శిలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గాంధారి : మండలంలోని జువ్వాడి గ్రామంలో ప్రజాపాలన గ్రామసభలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, మండల ప్రత్యేక అధికారి లక్ష్మి ప్రసన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు అర్హులను ఎంపిక చేసామని ఎవరైనా అర్హులు అయిఉండి అర్హుల జాబితాలో పేరు లేకపోతే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, ఈజీఎస్ ఏపివో శృతి, ఏపిఎం గంగరాజు, పంచాయతీ కార్యదర్శి చంద్రకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, సంగయ్య, గ్రామ అధ్యక్షులు భూమేష్, ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

నిలదీతల మధ్య గ్రామసభలు

సదాశివనగర్ : మండలంలోని పలు గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల జాబితా చదవగానే గ్రామ ప్రజలు ఒకేసారి అధికారులపై విరుచుకుపడ్డారు. ఈ జాబితాలో ఆర్యులైన వారికి ఇండ్లు రాలేదని అధికారులను నిలదీశారు. జాబితా ఎలా తయారు చేశారని ప్రశ్నల వర్షం కురిపించారు. గ్రామాలలో ప్రజలు నిలదీయడంతో అధికారులు ప్రజలకు ఎలాంటి సమాధానం చెప్పకపోవడంతో సంవత్సరంగా సభ కొనసాగిన విషయాన్ని అధికారులకు తెలియగానే మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామంలో జాబితాలో తమ పేరులు లేవని ఆందోళన చేశారు. ఈ విషయం తెలిసినా కామారెడ్డి అడిషనల్ కలెక్టర్ విక్టర్, తహసీల్దార్ గంగాసాగర్ గ్రామానికి చేరుకుకొని గ్రామస్తులకు నచ్చచెప్పారు. ప్రభుత్వ పథకాలు అందరికీ ఇండ్లు వస్తాయని వారికి తెలియజేశారు. మండల కేంద్రంలో సభ ప్రారంభం రాగానే అధికారులు ఇందిరమ్మ ఇండ్ల జాబితాను చదువుతుండగానే పేర్లు లేవని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. అనంతరం సభ వాయిదా పడింది.

వివాహిత అదృశ్యం



నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని ఖండేభల్లూర్ గ్రామానికి చెందిన వివాహిత ప్రీతిక (24) అదృశ్యమైన ఘటన మంగళవారం చోటుచేసుకున్నట్టు జుక్కల్ ఎస్సై భువనేశ్వర్ బుధవారం తెలిపారు. ఖండేభల్లూర్ గ్రామానికి చెందిన ప్రశాంత్ గొండాకు చిన్నఏడ్గి గ్రామానికి చెందిన ప్రీతికతో ఏడాది క్రితం వివాహం జరిగింది. ఇటీవలే పై చదువుల కొరకు కోచింగ్ నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్లి తిరిగి 25 రోజుల క్రితం స్వగ్రామం అత్తగారిల్లు అయిన ఖండేభల్లులకు తిరిగి వచ్చాడు. 21వ తేదీన తల్లితో కలిసి ప్రశాంత్ తన వ్యవసాయ భూమిలోకి వెళ్లి తిరిగి సాయంకాలం ఇంటికి రాగా ఇంటికి తాళం వేసి ఉంది. తాళం తీసి చూడగా ఇంట్లో ఎవరూ లేరు. భార్య ప్రీతిక ఇంట్ల లేకపోవడంతో చుట్టుపక్కల వెతికారు. ఆచూకీ కొరకు గ్రామంలో తెలిసిన వాళ్లను బంధుమిత్రులకు వాకబు చేయగా ఎక్కడ కూడా ఉన్నట్టు ఆనవాళ్ల కనబడలేదు. అనుమానం వచ్చిన కుటుంబీకులు వెంటనే జుక్కల్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్సై భువనేశ్వర్ తెలిపారు.

సూపరింటెండెంట్‌కు సన్మానం



సన్మానించిన పలువురు

నవతెలంగాణ-సదాశివనగర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి నందు సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న సతీష్ చంద్ర.. బుధవారం తన 25 సంవత్సరాల సర్వీస్‌ను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. వృత్తిలో భాగంగా కళాశాలకు వివిధ రకాల సేవలు అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. సి.శోభారాణి, వైస్ ప్రిన్సిపల్ మీనా, అకాడమిక్ కో ఆర్డినేటర్ వనజ, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం అతన్ని సన్మానించి, అభినందనలు తెలియజేసారు.

కామారెడ్డి మాస్టర్ ప్లాన్ రద్దుకు కృషి చేస్తాం

- మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియా

నవతెలంగాణ-కామారెడ్డి

రైతులు అధైర్యపడవద్దని మీకు మేమండగా ఉంటామని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియా అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. తాను కూడా రైతు బిడ్డనే అని తన వంతు రైతన్నలకు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు.



మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వినతి పత్రాన్ని అందజేత

మాస్టర్ ప్లాన్ రద్దు విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుల వద్దకు వెళ్లి మాస్టార్ ప్లాన్ రద్దు చేయిస్తామన్నారు. మాస్టర్ ప్లాన్‌లో భూములను కోల్పోతున్న రైతులు మున్సిపల్ కార్యాలయం వద్దకు వచ్చి మున్సిపల్ చైర్ పర్సన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ స్పందన, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, రైతన్నలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో పల్లెనిద్ర

నవతెలంగాణ-ఎల్లారెడ్డి (లింగంపేట్)



ఎల్లారెడ్డి, లింగంపేట్ మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు మండలంలోని అన్నసాగర్, లింగంపేట్ మండల కేంద్రంలో పల్లెనిద్ర కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు పాల్గొన్నారు. ఎమ్మెల్యే చేస్తున్నటువంటి అభివృద్ధి పనుల గురించి కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమా పథకాలను గడప గడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలు వివరిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మట్లాడుతూ.. జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు ప్రభుత్వం ఇస్తుంది అని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే కో-అర్డినేషన్ కమిటీ సభ్యులకు తెలపాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి, లింగంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నారాగౌడ్, వంజరి ఎల్లమ్మయ్య, ప్రసాద్‌గౌడ్, అశోక్, మాజీ ఎంపిటిసి గురుప్రతాప్, పెద్దారెడ్డి మాజీ ఎంపీటీసీ సంతోష్, డైరెక్టర్ గంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణ పనులు పరిశీలన

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణరెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత నెల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది, స్టాంప్ వెండర్లు తనని కలిశారని స్వంత భవనం లేక పాత రాజంపేటలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌లు జరగటం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని తన దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. ప్రజలకు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని భావన నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. స్థానికంగా వచ్చే ఫిబ్రవరి నెలలో స్వంత భవనంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలై ప్రజలకి ఇబ్బందులు తప్పుతాయని తెలిపారు.



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ప్రజా గొంతుక నవతెలంగాణ

- క్యాలెండర్ ఆవిష్కరణలో మాజీ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి



క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-పెద్దాకొడప్‌గల్

'ఆర్థికంగా అట్టడుగునా ఉన్నా.. ప్రజల గొంతుకగా నవతెలంగాణ నిలుస్తోంది. నవతెలంగాణ పత్రిక లౌకిక విలువలకు కట్టుబడి వార్తా కథనాలు రాస్తుందని' మాజీ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి అన్నారు. నవతెలంగాణ క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవతెలంగాణ నిజాయితీ నిబద్ధతతో పయనిస్తుందని, ప్రతి అక్షరం ప్రజల పక్షం అన్న నినాదంతో 40 ఏళ్ల పైబడి ప్రజల గొంతుకను వినిపించిన ప్రజాశక్తి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని అనుదినం జనస్వరం జనం గొంతుకగా నిలుస్తోందని అన్నారు.

విద్యార్థుల అల్పాహారానికి విరాళం

నవతెలంగాణ-సదాశివ నగర్

మండలంలోని పద్మాజీవాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం కోసం ఎఎంసి చైర్మన్ వద్ల ధనలక్ష్మి తన వంతుగా రూ.1000 అందించినట్టు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

మాజీ కౌన్సిలర్‌కు పరామర్శ

నవతెలంగాణ-కామారెడ్డి

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ సంగి మోహన్ తల్లి గత వారం క్రితం అనారోగ్యంతో మరణించగా.. వారి కుటుంబాన్ని పార్టీ జిల్లా అధ్యక్షులు యంకె ముజీబోద్దిన్ బుధవారం పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అనంతరం తెలంగాణ ఉద్యమ సమయంలో సంగి మోహన్, ఆయన తల్లి సేవలను కొనియాడారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ కామారెడ్డి నియోజకవర్గ అధికార ప్రతినిధి గైని శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గెరిగంటి లక్ష్మినారాయణ, జెర్సీ నర్సింలు, దుబ్బాక ప్రసాద్, అన్నారం నరేష్‌రెడ్డి, సంగి రాజలింగం, సంగి ప్రవీణ్, సంగి భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు టీకాలు వేయించాలి

నవతెలంగాణ-భిక్కనూర్

సరైన సమయంలో పిల్లల తల్లిదండ్రులు పిల్లలకు టీకాలు వేయించాలని మెడికల్ అధికారి దివ్య తెలిపారు. బుధవారం మండలంలోని ఇసాన్నపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్‌ను సందర్శించి రికార్డులు, టీకాల వివరాలు, వ్యాక్సిన్ గడువు తేదీ వివరాలు పరిశీలించారు. చిన్నారుల టీకాల విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వైద్యులు ప్రశాంత్, ఆరోగ్య విస్తరణాధికారి వెంకటరమణ, ఏఎన్ఎం యశోద, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-లింగంపేట్

ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్‌రావు ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నారాగౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని భవానీపేట గ్రామంలో సీసీ రోడ్డు పనులను బుధవారం ప్రారంభించారు. సిసి రోడ్డు నిర్మాణానికి రూ.5లక్షలు నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైనారిటీ సెల్ రఫీయొద్దీన్, గ్రామ శాఖ అధ్యక్షులు జీవన్, ఎంపీటీసీ యదుల్‌లి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చద్మల్ తండాలో ర్యాలీ

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని చద్మల్ గ్రామంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మొదటి వార్షికోత్సవ సందర్భంగా శ్రీరామ ఆలయం నుంచి సేవాలాల్ ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ జడ్పీటీసీ సభ్యుడు తానాజీరావు ర్యాలీలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజ నిర్వహించారు. కార్యక్రమంలో అమర్ సింగ్, పెంటయ్య, దేవి సింగ్, రాతిరం, మారుతి, జగదీష్, శ్రీకాంత్, తాండ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

జయంతి వేడుకలకు హాజరు కావాలి

నవతెలంగాణ-తాడ్వాయి

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలకు హాజరుకావాలని అధ్యక్షులు పి.సతీష్, ఉపాధ్యక్షులు, ఎం.దత్తాత్రేయులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేతాజీ యూత్ ఆధ్వర్యంలో నేడు ఉదయం 10 గంటలకు జయంతి వేడుకలకు మండలంలోని ఆయా గ్రామాల్లోని యువజన సంఘల సభ్యులు తదితరులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

కుమ్మన్‌పల్లిలో అంగన్వాడీ విద్యార్థులకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలం కుమ్మన్‌పల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు బుధవారం పంచాయతీ కార్యదర్శి మద్దిలేటి దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ మహిళ శిశు సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న చిన్నారులకు మంజూరైన దుస్తులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాధర్, అంగన్వాడీ టీచర్ పద్మ, లక్ష్మణ్, లలిత, రేణుక గ్రామస్థులు పాల్గొన్నారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న జీపీ కార్యదర్శి

విద్యార్థులకు క్విజ్ పోటీలు

- బహుమతులు అందజేత

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కూనేపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో వర్డ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీల నిర్వహించి వారికి బహుమతులు అందజేసినట్టు వర్డ్ సంస్థ ప్రతినిధి కమ్యూనిటీ కోఆర్డినేటర్ రజిత, చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 8, 9, 10 వ తరగతి బాలికలకు వివిధ అంశాల పైన అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వర్డ్ సంస్థ ప్రతినిధి

గ్రామసభల పేరిట ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ప్రజాపాలన గ్రామ సభలను రెండు రోజులుగా గమనిస్తుంటే ఈ గ్రామ సభలు బోగస్ సభల్లా ఉన్నాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ఈ ప్రజా పాలన గ్రామ సభల పేరిట ప్రజలను మోసం చేస్తుందన్నారు. తన స్వగృహంలో బుధవారం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ఎన్నికలప్పుడు 6 గ్యారంటీలు, 420 హామీలు 100 రోజుల్లో ఇస్తా అని కాంగ్రెస్‌కు ఓట్లేయించుకుని గద్దెనెక్కిండని అన్నారు. చెప్పింది ఇవ్వమంటే దరఖాస్తు పేరిట ప్రజలను జిరాక్స్ సెంటర్‌లకు, మీ సేవ సెంటర్‌లకు, మండలాఫీసుల చుట్టు సంవత్సరం పాటు తిప్పుకుంటూ ఒక్క హామీ సక్రమంగా నెరవేర్చటం లేదన్నారు. ఒకసారి మండల కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వమన్నారు. రెండవ సారి ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు ఇవ్వమన్నారు. మూడవ సారి ఇంటింటి సర్వేలో చెప్పుమన్నారు. తీరా సంవత్సరం గడిచినాక మళ్ళీ నాల్గవసారి గ్రామ సభలల్లో దరఖాస్తులు ఇవ్వమంటున్నారని విమర్శించారు. సంవత్సరంపాట ఇచ్చిన దరఖాస్తులు ఎటుపోయాయని, ఎక్కడ పడేశారని ఆయన ప్రశ్నించారు. సర్పంచు, ఎంపీటీసీల ఎన్నికలోస్తున్నాయని, ప్రజలను మభ్యపెట్టేందుకే ఈ గ్రామ సభల డ్రామా అన్నారు. ఈ ఎన్నికల అయిపోయినంక గ్రామ సభల్లో ఇచ్చిన దరఖాస్తులు కూడా పడేస్తారా? అని ప్రశ్నించారు. ఈ గ్రామ సభలు పేరుకే పెడుతున్నారని మీ కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అంటున్నారని, గ్రామ సభలు ఉట్టియే, కాంగ్రెస్ కార్యకర్తలు చెప్పినోళ్ళకే ఇండ్లు, రేషన్ కార్డులు వస్తాయంటున్నారని ఇది నిజమైతే గ్రామసభలు ఎందుకని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చెప్పినోళ్ళకే ఇండ్లు, రేషన్ కార్డులు ఇస్తే, ఈ గ్రామ సభలెందుకు? అధికారుల సర్వే లెందుకు? అని ప్రభుత్వాన్ని నిలదీశారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

లబ్దిదారుల లిస్టు గ్రామసభలోనే పెట్టాలని పట్టుపట్టండి

లబ్దిదారులకు పిలుపు

మీ పేరు లబ్దిదారుల లిస్ట్‌లో ఈ గ్రామ సభలోనే పెట్టాలని పట్టు పట్టండని, అప్పుడే మీకు న్యాయం జరుగుతుందని లబ్ధిదారులకు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు.రెండు రోజులుగా చూస్తున్నాం.. అనేక గ్రామాల్లో లబ్దిదారులు వారి పేర్లు లిస్ట్‌లో లేకపోతే అధికారులను నిలదీస్తున్నరని, మీరు కూడా అడగండని, మీకు తోడుగా గ్రామ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఉంటారు భయపడొద్దని అన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలని ఈ గ్రామ సభల్లో అధికారులను అడగండని రైతులకు పిలుపునిచ్చారు. ఎగ్గొట్టిన వానాకాలం రైతుబంధును ఇవ్వాలని, ఎండాకాలం పంటకు రూ.12వేలు కాదు రూ.15వేలు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేయాలన్నారు.

పింఛన్లు అడగండి..

కోడలికి 2500, అత్తకు 4000 పెన్షన్ ఏమయిందని ఈ గ్రామ సభలో అడగాలన్నారు.తులం బంగారం ఏమయ్యిందని నిలదీయాలని యువతీ యువకులకు పిలుపునిచ్చారు. 5 లక్షల ఫీజ్ కార్డు ఏమయిందని, స్కూటీలు ఏమయ్యాయని, 4000 నిరుద్యోగ భృతి ఎప్పుడిస్తవని ముఖ్యమంత్రిని ప్రశ్నించాలన్నారు.

సునీల్‌కుమార్.. రుణమాఫీ చేయించు

బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాబట్టి ముఖ్యమంత్రితో బాల్కొండ నియోజకవర్గంలోని 31వేల మంది రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయించు అన్నారు. ఎగ్గొట్టిన రైతు బంధు, కోడళ్లకు 2500, అత్తకు 4000, తులం బంగారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. అప్పుడు నువ్వు సిపాయివి అయితవు కానీ, నా మీద ఏడిస్తే సిపాయివి కావు అని సూచిస్తున్నా.. అని అన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ ఆయా మండలాల అధ్యక్షులు బద్దం ప్రవీణ్ రెడ్డి, నాగధర్ రెడ్డి, దేవేందర్, దోన్ కంటి నర్సయ్య, చౌట్ పల్లి రవి, ఆర్మూర్ మహేష్, డొల్ల రాజేశ్వర్, సింగిల్ విండో చైర్మన్ లు మోహన్ రెడ్డి, రాజేశ్వర్, సామ మహిపాల్, రేగుళ్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.

కోడి గుడ్డు మీద ఈకలు పీకుతున్న ప్రశాంత్‌రెడ్డి

- బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సునీల్ రెడ్డి

నవతెలంగాణ-మోర్తాడ్

ప్రజల ద్వారా ఎన్నుకోబడి ప్రజా ప్రతినిధిగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే విషయంలో ఏడాది కాలంలో ప్రజా సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్న ప్రశాంత్ రెడ్డి కోడిగుడ్డు మీద ఈకలు పీకుతున్నట్టుగానే వ్యవహరిస్తున్నాడని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ ముచ్చుల సునీల్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రజా నిలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు అందకుండా ఉద్దేశపూర్వకంగా ప్రవర్తిస్తున్నాడని, పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు రేషన్ కార్డులు, అర్హులకు పింఛన్లు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఒక్కొక్కటి అమలు చేస్తుంటే ఓర్వకుండా ప్రజా పాలన ప్రజల సంక్షేమాలను మరిచి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. పది సంవత్సరాలు పెండింగ్లో ఉన్న రేషన్ కార్డుల సమస్యలను తీరుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు భూమిలేని నిరుపేదఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 12వేల రూపాయలు ఆర్థిక సాయం అందించే పథకాలను జనవరి 26 నుండి అమలు చేస్తుందని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కలిపి 246 కల్యాణ లక్ష్మి చెక్కులు మంజూరు అయి దాదాపు మూడు నెలలు గడుస్తున్న వాటిని పంపిణీ చేయడంలో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ప్రొటో కాల్ పాటించకుండా లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. ప్రస్తుతం ఆ చెక్కుల కాలపరిమితి కూడా గడిచిపోయే పరిస్థితి ఏర్పడిందని లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అందకుండా ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు రావాలంటే సంవత్సరాల కాలం పట్టేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలలకే చెక్కులు వస్తున్న వాటిని పంపిణీ చేయకుండా బహిష్కరిస్తున్నట్లు చెప్పడం సరికాదని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్లో పెట్టిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఈ ప్రజా ప్రభుత్వం విడుదల చేసిందని, తక్షణమే ప్రొటో కాల్ ప్రకారం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయాలని అన్నారు.



మాట్లాడుతున్న సునీల్‌రెడ్డి

నాలుగు పథకాల కోసం ప్రజాపాలన గ్రామసభలు జరుగుతుంటే పాల్గొనకుండా తన అనుచరులను గ్రామసభలకు పంపించి గ్రామసభలలో ఘర్షణను చేయించడం తన స్థాయికి తగింది కాదని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను తప్పుదోవ పట్టించే విధంగా చేస్తే ప్రజలు తప్పనిసరిగా గుణపాఠం చెప్తారని అన్నారు. ఇప్పటికైనా ప్రశాంత్ రెడ్డి ప్రొటో కాల్‌ను పాటించి ప్రజా పాలనలో పాల్గొని సంక్షేమ పథకాలను వివరించాలని అన్నారు. వీటితోపాటు ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులతో బాటు , సీఎం సహాయక నిధి చెక్కులను తక్షణమే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు సుంకేటరవి, ముత్యాల రాములు, నర్సారెడ్డి, దేవా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు నలంద విద్యార్థులు ఎంపిక



రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు ఎంపికైన నలంద విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ పరిధిలోని నలంద ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులు జనవరి 9న నిర్వహించిన డివిజన్ స్థాయిలో అబాకస్ పరీక్షల్లో ర్యాంక్స్ సాధించారు. ఈ సందర్భంగా బుధవారం విశ్వం ఎడ్యుకేషన్ శ్రీహరి ఆధ్వర్యంలో ఎంఎస్ఆర్ గార్డెన్స్‌లో జోనల్ స్థాయి పోటీలలో సుమారు 30మంది విద్యార్థులు పాల్గొన్నారు. అబాకస్ పరీక్షల్లో నలంద పాఠశాల నుంచి మహిూన్నత్, ధనుశ్రీ, అక్షర, ఆయుష్, ఋషిక శ్రీ, సాకేత్, శ్రద్ధ పాల్గొన్నారు .ఇందులో నుంచి మహిూన్నత్ రాష్ట్రస్థాయి అబాకస్ పరీక్షకి ఎంపిక అయ్యారు. ఫిబ్రవరి 2న హైదరాబాద్ కూకట్‌పల్లిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీ పరీక్షల్లో ఈ విద్యార్థి నలంద పాఠశాల తరఫున ఈ పరీక్షల్లో పాల్గొంటాడానీ పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ సాగర్ తెలిపారు. కారెస్పాండంట్ ప్రసాద్ , మహిూన్నత్ . గైడ్ చేసిన ఉపాధ్యాయులు రాజశ్రీ, నిఖిత ను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విశ్వం అబాకస్ పోటీల్లో జెంటిల్ కిడ్స్ విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరిచిన జెంటిల్‌కిడ్స్ విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో జెంటిల్ కిడ్స్ ప్లేస్కూల్ పిల్లలు విశ్వం అబాకస్, వేదిక్ మ్యాథ్స్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారిచే నిర్వహించబడిన జిల్లాస్థాయి అబాకస్ పోటీలలో ఘన విజయం సాధించారు. కార్యక్రమంలో ఇద్దరు జెంటిల్ కిడ్స్ విద్యార్థులను రాష్ట్రస్థాయికి సెలెక్ట్ చేశారు. ఫిబ్రవరి 2న జరగబోయే రాష్టస్థాయి అబాకస్ అండ్ వేదిక్ మాథ్స్ పోటీలలో ఈ పిల్లలు పాల్గొంటారని విశ్వం ఎడిటర్ అబాకస్ వేదిక మ్యాథ్స్ హైదరాబాద్ సంస్థ బుధవారం తెలిపారు.. జిల్లాస్థాయిలో గెలుపొందిన రాష్టస్థాయికి సెలెక్ట్ అయిన వారికి ప్రశంస పత్రాలు, మెమెంటో అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండ్ గుజరాతి ప్రకాష్ ప్రిన్సిపల్ లత, ఉపాధ్యాయులు రజిత తదితరులు పాల్గొన్నారు.

అబాకస్, వేదిక్ మ్యాథ్స్‌లో లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల సత్తా



అబాకస్, వేదిక్‌మ్యాథ్స్‌లో లిటిల్‌ఫ్లవర్ సత్తాచాటిన విద్యార్థులు

నవతెలంగాణ-మెండోర

ఆర్మూర్ ఎంఆర్ గార్డెన్‌లో విశ్వం ఎడ్యుకేషన్ వారు నిర్వహించిన అబాకస్, వేదిక్ మ్యాథ్స్ 2024-25 సంవత్సర జోనల్ లెవల్ కాంపిటీషన్‌లో లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ వెల్గటూర్ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి స్టేట్ లెవల్‌కి సెలెక్ట్ అయ్యి సత్తా చాటారు. అబాకస్‌లో నవదీప్(మెండోర), ఎ.ఆధ్య(రెండవ తరగతి) స్టేట్ లెవల్‌కు సెలెక్ట్ కాగా 13 మంది విద్యార్థులు కన్సలేషన్ ప్రైజెస్(బహుమతులు) గెలుపొంది మొత్తం 15 మంది విద్యార్థులు బహుమతులు గెలుచుకుని ప్రథమ స్థానంలో నిలిచినట్లుగా పాఠశాల కరస్పాండెంట్ అజ్మత్ పాషా తెలిపారు. విద్యార్థులకు ఉన్నత విద్యను బోధిస్తూ కాంపిటేషన్ విద్యలో ప్రథమ స్థానంలో నిలిచేలా విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులను కరస్పాండెంట్ అజ్మత్ పాషా కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రథమ స్థానంలో నిలిచి స్టేట్ లెవల్‌కు సెలెక్ట్ అయిన విద్యార్థులను అభినందించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రానికి చెందిన డిస్కో నరసయ్య కుటుంబ సభ్యులను బుధవారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ పరామర్శించారు. నరసయ్య ఇటీవల గుండెపోటుతో మరణించారు. ముత్యాల సునీల్ కుమార్ వారి కుటుంబ సభ్యులు పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. అనంతరం మండలంలోని హాసకొత్తూర్ గ్రామానికి చెందిన కిషన్ గౌడ్ ఇటీవల గుండెపోటుతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, నాయకులు నిమ్మ రాజేంద్రప్రసాద్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ రఫీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిజిసిటిఏ క్యాలెండర్ 2025 ఆవిష్కరణ



క్యాలెండర్ ఆశిష్కరిస్తున్న టిజిసిటిఏ సభ్యులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో బుధవారం తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ నిజామాబాద్ విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డా. రామ్ మోహన్ రెడ్డి, అధ్యాపకులు టిజిసిటిఏ క్యాలెండర్ -2025 ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు డా. ఎం. రామస్వామి మాట్లాడుతూ కళాశాల విద్యను మెరుగు పరచడంలోనూ, అధ్యాపకుల సమస్యలు పరిష్కారం చేయడంలోను టిజిసిటిఏ కీలకపాత్ర పోషించినదని అన్నారు. కార్యదర్శి డా. దండుస్వామి మాట్లాడుతూ అధ్యాపకులకు సిఎఎస్‌లను సాధించి పెట్టిన ఘనత టిజిసిటిఏ. అసోసియేషన్ దే అన్నారు. ఈ కార్ర్యమంలో రాష్ట్రవర్గ కోశాధికారి డా. ఐ. గంగాధర్, అధ్యాపకులు రంగారత్నం, భారత్ రాజ్, రాజేష్, ముత్తెన్న, అజయ్, చంద్ర శేఖర్, ఉమాకిరణ్ , నసీహద బేగం, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత



చెక్కులు అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని కేసుపల్లి గ్రామంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయనిధ చెక్కులకు సహకరించిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కేసుపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పిరమిడ్ సభ్యులు


నవతెలంగాణ-ఆర్మూర్

సుప్రసిద్ధ దేవస్థానం సిద్దులగుట్ట వద్ద నిర్మించిన తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద రెండవ పిరమిడ్ శ్రీ నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యాన మందిర నూతన సంవత్సర క్యాలెండర్లను బుధవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ గుర్రం వివేకానంద రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సిద్దులగుట్టపై ధ్యాన ప్రశాంతత కొరకు అద్భుతమైన ధ్యాన మందిర నిర్మించడం అభినందనీయమని పేర్కొన్నారు. సిద్దుల గుట్ట ప్రతిష్టతను పిరమిడ్ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేయడం కోసం ఎంతో కృషి చేస్తూ ఇంటింటికి క్యాలెండర్‌ను పంపిణీ చేయడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. కార్యక్రమంలో పిఎస్ఎస్ఎం జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి, ప్రధాన సలహాదారులు విశ్వాంత జిల్లా పంచాయతీ అధికారి, ఉపాధ్యక్షులు మామిడి లక్ష్మారెడ్డి, సభ్యులు డీకొండ శ్రీనివాస్, రాజు సత్యం, అంకాపూర్ ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డును ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణం లోని అంగడి బజార్ వద్ద నిర్మించిన కూరగాయల మార్కెట్ యార్డును బుధవారం స్థానిక ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ప్రారంభించారు. దీన్ని రూ.28 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, వైస్ చైర్మన్ షేక్ మున్న ,కౌన్సిలర్ ఆకుల శ్రీనివాస్, సర్వ సమాజ్ అధ్యక్షులు సుమన్, ఆకుల రాజు తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్‌యార్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పాత్రికేయులు లక్ష్మినారాయణ గుండె పోటుతో మృతి



నవతెలంగాణ-మాక్లూర్

మండలకేంద్రంలోని సీనియర్ పాత్రికేయులు హిరామల్ల లక్ష్మినారాయణ(64) గుండె పోటుతో బుధవారం మృతి చెందారు. 34 సంవత్సరాలుగా వివిధ పత్రికల్లో, మీడియా చానల్లో విధులు నిర్వహించారు. మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఉన్నారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. అంత్యక్రియల్లో వివిధ పార్టీల నాయకులు, మండల, జిల్లా పత్రిక మిత్రులు పాల్గొన్నారు.

వ్యభిచార గృహంపై దాడి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఏసీపీ టాస్క్ ఫోర్స్ నాగేంద్ర చారి ఆధ్వర్యంలో సీఐ టాస్క్ ఫోర్స్ అంజయ్య, సిసిఎస్ సిబ్బంది వ్యభిచార గృహంపై దాడిచేశార. నాలుగో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పంచముఖి హనుమాన్ టెంపుల్ బ్యాక్ సైడ్, రోడ్ నెంబర్ 7లో ఆర్గనైజర్ ఒకరు, బాధితురాళ్లు ఇద్దరు, కస్టమర్స్ ఇద్దరు, ఆరుసెల్ ఫోన్స్, 5900నగదు ట్టుకున్నట్లు సిసిఎస్ పోలీసులు బుధవారం తెలిపారు. పట్టుకున్న వారిని తదుపరి చర్యల నిమిత్తం నాల్గవ పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు.

విద్యుత్ ఆర్టిజెన్లను పట్టించుకోని ప్రభుత్వం



దీక్షలో పాల్గొన్న ఆర్టిజెన్లు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న విద్యుత్ ఆర్టిజెన్స్ రిలే నిరాహార దీక్షలు మూడవ రోజుకు చేరాయి. ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడం విచారకరమని, కామారెడ్డి జిల్లా సీనియర్ ఆర్టిజన్స్ అడ్వైజర్ నాంపల్లి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి నిజామాబాద్ ఎస్ఈ కార్యాలయం ముందు బుధవారం నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ ఆర్టిజన్లను కాంగ్రెస్ ప్రభుత్వం (కన్వర్షన్) పర్మినెంట్ చేస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చిందన్నారు. కానీ ఇప్పుడు విద్యుత్ ఆర్టిజన్లను పట్టించుకోవడంలేదని తీవ్ర మనోవేదనకు గురయ్యారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పర్మినెంట్ చేస్తానని మోసం చేసిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే విద్యుత్ ఆర్టిజన్లను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీని నిలబెట్టుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్చల ద్వారా ఆర్టిజన్ల యొక్క సమస్యలను పరిష్కరించి, 20వేల ఆర్టిజన్ కుటుంబాల జీవితాలలో వెలుగును నింపాలని వారు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఆర్టిజన్ కార్మికులు రాజ్యాంగపరమైన హక్కులను వారి ఫలాలను అందించాలని కోరారు. సమావేశంలో ఆర్టిజన్స్ బాలేశం. రామ్ చంద్రం. వెంకటేష్. రాజిరెడ్డి. సునీల్ కుమార్. కుమారస్వామి. స్వామి, కార్మికులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణం లోని జడ్పిహెచ్ఎస్ బాయ్స్ పాఠశాలలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల పట్ల బుధవారం అవగాహన కల్పించారు. ప్రతి పాఠశాల, ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు, కంపోస్టు పీట్‌లు ఏర్పాటు చేసుకోవాలని సిజిఆర్ ప్రతినిధులు సూచించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నర్సయ్య మాట్లాడుతూ.. ఒక్క చెట్టు లక్ష అగ్గి పుల్లలను ఇస్తుందని, ఒక్క అగ్గి పుల్ల లక్ష చెట్లను కాలుస్తుందని అన్నారు. మనం ఎప్పుడు చెట్టు లాగా బతకాలి అగ్గి పుల్లలా మారకూడదని అన్నారు. పాఠశాలలో రావి చెట్టును "మాతృ వృక్షం"గా ప్రకటించడం జరిగిందని తెలిపారు. పనస మొక్కను నాటారు. ప్రతి తరగతి నుండి ఇద్దరు పిల్లల్ని స్కూల్ ఎర్త్ క్లబ్ గా 8 మంది విద్యార్థులతో ఏర్పాటు చేశామన్నారు. గ్రీన్ టీచర్లుగా బయో సైన్స్ టీచర్ శోభ, గోదావరి, గంగ నర్సయ్య, అంజాద్, తదితరులు బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారులు

దాతలకు సన్మానం



నవతెలంగాణ-బోధన్

హూన్స ఎంపిహెచ్ఎస్ హైస్కూల్‌లో దాతలను బుధవారం సన్మానించారు. సాలూర మండలం హూన్స ప్రభుత్వ పాఠశాలలో 8,9 తరగతి విద్యార్థులకు దుస్తులు వరకు డొనేషన్ చేసిన హెచ్‌డిఎఫ్సి ఇన్సూరెన్స్ నిజామాబాద్ బ్రాంచ్ మేనేజర్ రంజిత్, సౌండ్ సిస్టం అందించిన సాటాపూర్ మాజీ సర్పంచ్ ఎకార్ పాషాకు, విద్యార్థులకు సాయంకాలం స్నాక్స్ అందిస్తున్న హూన్స యూత్ ప్రెసిడెంట్ అరుణ్‌కు గ్రామస్థులు, ఉపాధ్యాయులు శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకర్, విలేజ్ కమిటీ వీరయప్పా, నారాయణ, పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రుక్మిణి, నాని, శంకర్, హనుమంతు పాల్గొన్నారు.

ప్రకృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత



నవతెలంగాణ-ఏర్గట్ల

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్"లో భాగంగా యంగ్ ఎర్త్ లీడర్స్ స్కూల్ ప్రోగ్రాంను నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎం.శంకర్, కార్యక్రమ కోఆర్డినేటర్ పి.నాగేష్‌లు మాట్లాడుతూ.. ప్రకృతి వైపరీత్యాలకు కారణం అవుతున్న ప్లాస్టిక్‌ను తగ్గించాలని కోరారు. మన చుట్టూ ఉన్న చెట్ల గొప్పదనాన్ని వివరించారు. పాఠశాలలో ఎర్త్ లీడర్స్‌గా వ్యవహరిస్తున్న విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసి, బాడ్జిలతో సత్కరించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం మైసాల సుధాకర్, పీడీ ఆనంద్, ఉపాధ్యాయులు గంగాధర్, రాములు, రవి, స్వప్న, చక్రపాణి, నవీన్, భూపతి, విజయ, కృష్ణ, ప్రసాద్, పాల్గొన్నారు.

గ్రామసభల్లో రచ్చ..

- ప్రజలు, అధికారుల మధ్య వాగ్వాదం
- ఇందిరమ్మఇండ్లలో అర్హులను పక్కనబెట్టారని ఆగ్రహం

నవతెలంగాణ-బాల్కొండ/ఎడపల్లి/మోపాల్

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26న అమలు చేయనున్న నాలుగు పథకాలకు గ్రామ పంచాయతీల వద్ద లబ్ధిదారుల ఎంపిక కోసం ఏర్పాటుచేసిన గ్రామ సభలు రచ్చ రచ్చగా కొనసాగాయి. ప్రజలు అధికారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మండల పరిధిలోని కిసాన్ నగర్, జలాల్ పూర్, ఇత్వర్ పేట్, బస్సా పూర్ గ్రామాలలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో అధికారులు ఈ పథకాల అర్హుల వివరాలు ప్రకటించారు. వివరాలు విన్న తర్వాత గ్రామల ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు కేవలం కొంతమందికి మాత్రమే అందజేసి చాలా మంది అసలైన అర్హులను పక్కనబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు సర్వేను సరైన విధంగా నిర్వహించలేదని, గ్రామంలో చాలా మంది ఇళ్లులేక అవస్థలు పడుతున్నారని ప్రజలు నిలదీశారు. గ్రామ సభల్లో తహశీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పథకాలకు అర్హత ఉండి అర్హులుగా ఎంపిక కానీ వారు నిరాశ చెందవద్దని, మరోసారి మండల ప్రజా పరిషత్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తామని పథకాల జాబితాలో పేరు లేని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



బాల్కొండ : కిసాన్‌నగర్‌లో..



మోపాల్‌లో..



ఎడపల్లి మండలంలో..

పేర్లురానివారు దరఖాస్తు చేసుకోవాలి

ఎడపల్లి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా అంశాలపై మండలంలోని దుబ్బ తండా, బాపునగర్, జానకంపేట బ్రాహ్మణపల్లి వడ్డేపల్లి ప్రజాపాలనలో భాగంగా గ్రామ సభలను మండల స్థాయి టీం, గ్రామస్థాయి టీం, అధికారులు బుధవారం నిర్వహించారు. నాలుగు పథకాలలో పేర్లు రాకపోతే గ్రామసభలో సంబంధిత అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని మండల స్థాయి అధికారులు తెలిపారు. కార్యక్రమంలో నయాబ్ తహసీల్దార్ అనూష, ఉపాధి హామీ ఏపిఓ శ్రీ వాణి, మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధి రామేశ్వరరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రేమ్ దాస్, తాజా మాజీ సర్పంచ్ బండారి దశరథ్, స్థానిక గ్రామ పెద్దలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాన్ని శుభ్రంగా ఉంచడమే లక్ష్యం

నవతెలంగాణ-ఎడపల్లి

గ్రామాన్ని శుభ్రంగా ఉంచడమే తమ లక్ష్యమని గ్రామపంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మంగల్‌పాడ్ గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులతో మురికి కాల్వలను శుభ్రం చేయించి కాలువలలో పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించే పనులు చేయించారు. చెడిపోయిన వాటి ప్లేస్‌లో వీధిలైట్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి తన వంతు విధులను క్రమంగా నిర్వహిస్తున్నానని, గ్రామపంచాయతీ కారోబార్ పద్మావతి, సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు తమ వంతు సేవలను అందిస్తున్నారని తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో రెండు రోజుల జైలు శిక్ష

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో మండలంలో ఉండే మెదక్ జిల్లాకు చెందిన మర్రి అంజయ్య అనే వ్యక్తి కి ఆర్మూర్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గంగాధర్ రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు కమ్మర్‌పల్లి ఎస్ఐ అనిల్ రెడ్డి తెలిపారు. బుధవారం కేసు విచారణలో భాగంగా ఆర్మూర్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గంగాధర్, మర్రి అంజయ్యకు రెండు రోజుల జైలు శిక్షను ఖరారు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనిల్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపద్దన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే జరిమానాలతో పాటు కొన్నిసార్లు జైలు శిక్ష కూడా గురికావాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

వేధింపులు భరించలేక ఆత్మహత్యయత్నం

నవతెలంగాణ-ఆర్మూర్



టార్గెట్లు పూర్తి చేయాలని తనను హెడ్‌పోస్ట్ మాస్టర్ వేధిస్తున్నాడని, ఆ వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నానని ఆలూర్ మండల కేంద్రానికి చెందిన పోస్ట్‌మ్యాన్ తొగర్ల రవీందర్ చేసిన వీడియో సోషల్ మీడియాలో బుధవారం తీవ్ర కలవరం రేపింది. పురుగులమందు తాగడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం పట్టణంలోని ఎంజె ఆస్పత్రికి తరలించగా, ఐసీయూలో చికిత్స పొందుతున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా ఈ ఘటనపై తపాలా శాఖ ఐక్యవేదిక తీవ్రంగా ఖండించింది.

బిజెపి కార్యకర్తకు 30 వేల ఆర్థిక సహకారం

నవతెలంగాణ-నవీపేట్



నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కార్యకర్తల సంక్షేమ నిధి నుండి మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ కార్యకర్త బునాది నవీన్‌కు 30 వేల ఆర్థిక సహకారాన్ని ఎంపీ పీఏ నారాయణ బుధవారం అందించారు. మూడు నెలల క్రితం బునాది ప్రవీణ్ మైండ్ స్ట్రోక్ కారణంగా నిజామాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందగా చికిత్స సమయంలో ఆసుపత్రికి వెళ్లి ఎంపీ అరవింద్ పరామర్శించి ధైర్యం చెప్పడంతో పాటు కార్యకర్తల సంక్షేమ నిధి నుండి 30 వేల ఆర్థిక సహకారాన్ని అందించడం పట్ల బాధితుడు నవీన్ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు సరీన్, ఆనంద్, వంశీ మోహన్, రాజేందర్ గౌడ్, భూషణ్, బండారి శేఖర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌డిసిసిబి బ్రాంచ్‌ను ఏర్పాటు చేయాలి

- పిఎసిఎస్ చైర్మన్ మిద్దె నరేందర్

నవతెలంగాణ-ఎడపల్లి

ఎన్‌డిసిసిబి బ్యాంక్ బ్రాంచ్‌ను ఏర్పాటు చేయాలని పిఎసిఎస్ చైర్మన్ మిద్దె నరేందర్ తెలిపారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర సహకార సంఘం, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్యను జానకంపేట సహకార సంఘం అధ్యక్షులు మిద్దె నరేందర్ ఆయన నివాసంలో బుధవారం మర్యాదపూర్వక కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉమ్మడి జిల్లాలో గత అనేక సంవత్సరాలుగా ప్రతి మండలానికి ఒక ఎన్‌డిసిసిబి బ్యాంకు బ్రాంచ్ ఉందని, ఎడపల్లి, రెంజల్ మండలాలలో బ్రాంచ్ లేనందున రైతులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుందని తెలిపారు. జానకంపేట్ గ్రామంలో బ్రాంచ్‌ను ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. రాష్ట్ర సహకార, వ్యవసాయ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించి, సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.



మంత్రి తుమ్మలను కలిసిన పీఏసీఎస్ చైర్మ్ మిద్దె నరేందర్

న్యాయవాదుల క్రీడా పోటీలు ప్రారంభం



క్యారం పోటీల్లో పాల్గొన్న న్యాయవాదులు

నవతెలంగాణ-బోధన్

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు మంగళవారం నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ క్రీడా పోటీలు నిర్వహించినట్లు ప్రతినిధులు తెలిపారు. ఇండోర్ క్రీడల్లో భాగంగా క్యారమ్స్, చెస్, షటిల్, టెన్నికోయిట్ (మహిళలకు) ముగ్గుల (మహిళలకు) పోటీలు నిర్వహించినట్లు అధ్యక్షులు ఈరడి పోశెట్టి, కార్యదర్శి ఎస్ఎస్ఆర్ కోటేశ్వరరావు, క్రీడా, సాంస్కృతిక కార్యదర్శి డాక్టర్. పి.సమ్మయ్యలో తెలిపారు. క్యారమ్స్ పోటీలో న్యాయమూర్తులు సీనియర్ సివిల్‌జడ్జ్ అజయ్ కుమార్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ సాయి శివ, ప్రత్యర్థులు స్పెషల్ మేజిస్ట్రేట్ శేషతల్ప సాయి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఉమేష్ రావు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని ముచ్కూర్, పిప్రి, దేవన్‌పల్లి గ్రామాల్లో బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్దిదారులకు బుధవారం అందజేశారు. బానోత్ ఇచ్చాలి, బుర్ర సంతోష్ గౌడ్, కురుమ లింబన్న, బసిరి బాలకృష్ణ, రామావత్ చందు లకు అందజేశారు. కార్యక్రమంలో మండల గిరిజన శాఖ అధ్యక్షులు బదావత్ గోపాల్ నాయక్, జిల్లా గిరిజన శాఖ ప్రధాన కార్యదర్శి మాలవత్ రాములు నాయక్, గ్రామ అధ్యక్షులు ఎం రమేష్, గ్రామ వీడీసీ బొడ్డు చిన్న గంగారం, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రిగ్గు గంగాధర్, దత్రిక శంకర్ మక్కల చిన్నయ్యకె రమేష్, భూక్యా ధర్సింగ్, ఎం రమేష్ బోండ్ల గంగాధర్, ఎం రమేష్, లింబాద్రి పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న నాయకులు

ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని తడపాకల్ గ్రామానికి చెందిన నర్రా రాజు ఇటీవలే బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. విషయాన్ని స్థానిక నాయకులు ఎంపీ ధర్మపురి అరవింద్ దృష్టికి తీసుకెళ్ళడంతో స్పందించిన ఆయన బుధవారం తన కార్యాలయంలో భాధితునికి రూ.50 వేలు చెక్కును ఆర్థిక సహాయంగా అందించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షులు ఏలేటి నారాయణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దాసరి రంజిత్ పాల్గొన్నారు.

ఇసుక అక్రమ తరలింపు.. వాహనాల సీజ్



పట్టుకున్న ఇసుక వాహనాలు

నవతెలంగాణ-పోతంగల్

మండలంలో సోమవారం రాత్రి సమయంలో మంజీరా నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్, బొలెరో వాహనాన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తగు చర్య నిమిత్తం సంబంధిత అధికారులకు అప్పగించినట్టు తెలిపారు.

రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-మోర్తాడ్



అబాకస్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

మండలంలోని దొనకల్ సరస్వతి విద్యానికేతన్ పాఠశాల చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పి. నాగేష్ బుధవారం తెలిపారు. ఆర్మూర్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. సీనియర్ లెవెల్‌లో 5వ తరగతికి చెందిన పి విహార, ఫోర్త్ క్లాసు కు చెందిన జె.శ్లేనీస్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికకాగా వారిని ఉపాధ్యాయ బృందం అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పిలత, ఉపాధ్యాయులు లావణ్య అభినందించారు.

సాలూరలో ఆక్యూప్రెషర్ చికిత్స శిబిరం

నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద గురువారం సొసైటీ ఆధ్వర్యంలో ఆక్యుప్రెషర్, మాగ్నటిక్, వైబ్రేషన్ చికిత్స శిబిరాన్ని సొసైటీ చైర్మెన్ అల్లె జనార్దన్ ప్రారంభించారు.ఈ సందర్భంగ అల్లె జనార్ధన్ మాట్లాడుతూ.. గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ చికిత్స శిబిరంలో ఆకు ప్రెషర్ చికిత్స నేచర్ క్యూర్ పద్ధతిలో భాగంగా చేస్తారని తెలిపారు. శరీరంలో ఏ భాగమైన అనారోగ్యానికి గురైతే దానిని అక్యుప్రెషర్ చికిత్సతో నయం చేసే అవకాశం ఉందని అన్నారు. రక్త ప్రసరణ సక్రమంగా జరగడానికి బయో ఎనర్జీ వ్యాధి నిరోధక శక్తిని పెంచడానిక అక్యుప్రెషర్ చికిత్స ఎంత దోహదపడుతుందని తెలిపారు. ఈ చికిత్స శిబిరం జోద్‌పూర్ వైద్యులచే నిర్వహించడం జరుగుతుందని, కావున వారం రోజులపాటు నిర్వహించే ఈశిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ శిబిరంలో అధిక బరువు తగ్గడానికి, రక్తపోటు, మధుమేహం, అసిడిటీ, థైరాయిడ్, మెడనొప్పి, తలనొప్పి, కీళ్ల నొప్పులు, మోకాళ్ళ నొప్పి, నడుము నొప్పి, తుంటి నొప్పి, ఆర్థరైటిస్, ఆస్తమా, బ్రాంకైటిస్, నిద్రలేమి, కంటి, చికెన్ గున్యా లాంటి వ్యాధులకు చికిత్స అందిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర నాయకులు ఇల్తెపు శంకర్, సొసైటీ సీఈఓ బసవంతరావు పటేల్, గ్రామ పెద్దలు సింగడి పాండు, సాలెన్ సంజీవ్, సురేష్ పటేల్, నాగరాజు, ఖదీర్, కండెల సంజీవ్, రమేష్, లింబయ్య, అంబదాస్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



ఆక్యూప్రెషర్ చికిత్సచేస్తున్న వైద్యులు

నేడు ఎడపల్లిలో గ్రామసభ


నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో నేడు ప్రజాపాలనలో భాగంగా గ్రామసభ నిర్వహిస్తున్నట్టు గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజుగౌడ్ బుధవారం తెలిపారు. గతంలో ప్రజాపాలన దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల పేర్లు జాబితాలో రాని పక్షంలో మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. మండల స్థాయి టీం అధికారులతో పాటు గ్రామస్థాయి టీం అధికారులు ప్రజాపాలన గ్రామసభలో పాల్గొంటారని పేర్కొన్నారు. గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కోటార్మూర్‌లో రెండు తలల పాము

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ కోటార్మూర్ శ్మశాన వాటికలో బుధవారం రెండు తలల పాము ప్రత్యక్షం అయింది. రోడ్డు దాటుతుండగా ఈ పామును చూసిన పలువురు భయాందోళన చెందగా, మరికొందరు తమ సెల్ ఫోన్లలో బంధించారు.



జిల్లాస్థాయిలో 14మంది లిల్లీపుట్ విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో బుధవారం నిర్వహించిన జిల్లాస్థాయి అబాకస్ లెవెల్ పోటీల్లో లిల్లీపుట్ పాఠశాల నుండి 14 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఎంఆర్ గార్డెన్లో కమిషనర్ చేతుల మీదుగా బహుమతులు బుధవారం తీసుకున్నారు. స్టేట్ లెవెల్‌లో శ్రీనిత అనే విద్యార్థి సెలెక్ట్ అయినట్టు పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ తెలిపారు. తమ పాఠశాలలోని 14 మంది విద్యార్థులు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులను ప్రశంసించారు. తమ పాఠశాలలో అబాకస్ వేదిక్ మ్యాస్ వంటి వాటిని విద్యార్థులకు నేర్పించడం జరుగుతుందని ఉపాధ్యాయురాలు సృజన, ప్రిన్సిపల్ దాసు తెలిపారు.

రైతుల పోరాట ఫలితంగానే పసుపు బోర్డు

- పసుపు క్వింటాల్‌కు రూ.15వేల మద్దతు ధర ప్రకటించాలి
- అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

పసుపు రైతులకు క్వింటాలుకు రూ. 15వేలు మద్దతు ధర ప్రకటించాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రభాకర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నాలుగు దశాబ్దాల కాల పోరాటాల ఫలితంగా పసుపుబోర్డు సాధించారని అన్నారు. రైతు నాయకుడు మనోహర్ రెడ్డి చెప్పులు ధరించకుండానే తిరుపతి వరకు పాదయాత్ర నిర్వహించడమే కాకుండా సుమారు 12 సంవత్సరాలు చెప్పులు వేసుకోలేదని అనేక రూపాల్లో ఉద్యమాలు జరిగాయని గుర్తు చేస్తూ,, స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్లో ప్రతి సంవత్సరం వ్యాపార సిండికేట్ కృత్రిమంగా ధరలు తగ్గిస్తుందని, ఆందోళనల చేసిన వ్యాపారుల్లో మార్పు రావడంలేదని, సాంగ్లీ మార్కెట్తో పోలిస్తే నిజామాబాద్ మార్కెట్లో క్వింటాలకు 4000 రూపాయలు ధర తక్కువ పలుకుతుందని, ఈ మాయ వ్యాపారులదే అని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వంపై పసుపు బోర్డు అధ్యక్షుడు. పల్లె గంగారెడ్డి ఒత్తిడి తెచ్చి 15 వేల రూపాయలు క్వింటాల్ ధర నిర్ణయించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పసుపుకు వెయ్యి రూపాయలు క్వింటాలకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డు సాధన కొరకు జరిగిన ఉద్యమంలో ఆర్మూర్ డివిజన్ ప్రాంత మహిళా రైతులపై. రైతు నాయకులపై కేసులు నమోదయి నేటికీ కోర్టులచుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా కేసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బి దేవారం, టియుసిఐ జిల్లా అధ్యక్షులు యం. ముత్తన్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభాకర్



దోమకొండ: గ్రామసభలో మాట్లాడుతున్న పలువురు



బీబీపేట్‌లో

అనర్హుల జాబితాపై గ్రామస్తుల అభ్యంతరం

నవతెలంగాణ-దోమకొండ/బీబీపేట్

మండలంలోని అంచనూర్, సీతారాంపూర్ గ్రామాలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల ముసాయిదా లబ్ధిదారుల జాబితాలను గ్రామ సభల్లో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పంచాయతీ కార్యదర్శిలు, అధికారుల ఆధ్వర్యంలో పథకాల జాబితాను గ్రామస్థులకు బుధవారం చదివి వినిపించారు. అంచనూరు, గ్రామ సభలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంకు భూమి ఉన్న వారిని ఎంపిక చేశారాని, భూమి లేని వారికి వచ్చే విధంగా చూడాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలోను అనర్హులను జాబితాను సిద్ధం చేశారని, దరఖాస్తులపై మళ్ళీ విచారణ చేయలని గ్రామస్థులు అభ్యతరం తెలిపారు. కార్యక్రమలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంతరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, నాయకులు ఆశలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దరఖాస్తులు స్వీకరించిన అధికారులు

కామారెడ్డి (బీబీపేట్) : బీబీపేట్ మండలంలోని తుజాల్పూర్ గ్రామపంచాయతీ ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. రైతు భరోసా, ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నాలుగు పథకాలు కొరకు అర్హులైన ప్రజల నుండి గ్రామ సభలో దరఖాస్తులను స్వీకరించారు. గ్రామ సభల్లో ఆమోదం పొందిన అర్హులైన వారందరికీ ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్టు గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో బంతి పూర్ణ చంద్రోదయ కుమార్ తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సతీష్ యాదవ్, మండల తాసిల్దార్ సత్యనారాయణ,. ఎస్ఐ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, గ్రామస్థాయిలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడి టీచర్లు, వివో ఏలు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పకడ్బందీగా పరీక్షలు నిర్వహణ

- ఇంటర్మీడియట్ అధికారి షేక్ సలాం

నవతెలంగాణ-లింగంపేట్

ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించనున్నట్టు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి షేక్ సలాం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సివిక్స్ గణితం బట్ని ప్రాక్టికల్ పరీక్షలు లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్షిక పరీక్షలు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్న కళాశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. నిఘా కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయి 30వ తేదీన పర్యవేక్షణ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఫిబ్రవరి 1న ఇంగ్లీషు, 3న సైన్స్ పరీక్షలు నిర్వహించనున్నట్టు ఆయన వెంట ప్రిన్సిపల్ నరేందర్, లెక్చరర్ ఉన్నారు.



కళాశాలను తనిఖీ చేస్తున్న ఇంటర్మీడియట్ అధికారి

ఏకలవ్య మోడల్ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానిస్టున్నట్టు ఏకలవ్య మోడల్ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు, పాఠశాల ప్రిన్సిపాల్ సురేశ్ చంద్రసిర్వి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతిలో బాలికలు 30, బాలురు 30, సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఫిబ్రవరి 16లోపు ష్ట్రజూ:7/ంవఎతీం‍ వశ్రీఖఅస్త్రఖఋ.స్త్రశీజ.ఱఅ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సిసి రోడ్లు పనులు ప్రారంభం

నవతెలంగాణ-రాజంపేట్ (భిక్కనూర్)

మండలంలోని నడిమితండా గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవరం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మధన్ మోహన్ రావు సహకారంతో నడిమి తాండ గ్రామంలో సిసి రోడ్లు పనులు ప్రారంభించినట్టు, గ్రామాల అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యేకు గ్రామస్తుల తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పిల్లల సంరక్షణ చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని భాగిర్థిపల్లి, భిక్కనూర్ గ్రామాలలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉమెన్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సమస్త సిసి శ్రీవిద్య వంశీకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు కౌమార దశలో వచ్చే మార్పులు, రక్తహీనత, పిల్లల సంరక్షణ చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్గారెడ్డి, రేఖ , ఊర్మిళ, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



గెలుపొందిన విద్యార్థులకు బహుమతలు అందజేత

సమస్యలు కోఆర్డినేషన్ సభ్యులకు తెలపాలి



నవతెలంగాణ-తాడ్వాయి

గ్రామాల్లో సమస్యలు ఏమైనా ఉంటే మండల కోఆర్డినేషన్ సభ్యులకు తెలుపాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకంటి వెంకట రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు మంగళ వారం రాత్రి సంతపేటలో నిర్వహించిన పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఏ గ్రామాల్లో నైన సమస్యలుంటే కోఆర్డినేషన్ సభ్యులకు తెలిపినట్లైతేసమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మణ చారి, గై నీ శివాజీ, జక్కుల రాజిరెడ్డి, సుతారి సాయవ్వ, గ్రామ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కంది విట్టల్, ఎల్లయ్య, ప్రవీణ్ గౌడ్, లక్ష్మి, బలం భయ్, జగదీశ్వర్, పార్టీ కార్యకర్తలు తదితరున్నారు.

కౌమార దశపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని ఎర్రపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం వార్డు సంస్థ ఆధ్వర్యంలో కౌమార దశలో జరిగే మార్పులపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కోఆర్డినేటర్ ఈ నర్సింలు తెలిపారు. అనంతరం చట్టాల నిర్వహణపై 8, 9 10, తరగతుల విద్యార్థిని విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానోపాధ్యాయులు డి సంగారెడ్డి అందజేసినట్లు తెలిపారు.

అకారణంగా 100కు డయల్ చేసినందుకు బైండోవర్

నవతెలంగాణ-భిక్కనూర్

ఆకారణంగా 100 డయల్ చేసినందుకు బుధవారం తహసీల్దార్ శివ ప్రసాద్ ముందు నలుగురు వ్యక్తులను బైండ్ ఓవర్ చేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన, అకారణంగా 100 డయల్ చేసి పోలీసుల సమయాన్ని వృధా చేసిన శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన నాయకలు

నవతెలంగాణ-వర్ని(రుద్రూర్)

సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగవ మహా సభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ ఏరియా కార్యదర్శి నన్నెసాబ్ పిలుపునిచ్చారు. బుధవారం మహాసభలకు సంబందించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సంగారెడ్డి పట్టణంలో మహా సభలకు ప్రజలు, కార్యకర్తలు తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో నెల్లూరి లక్ష్మణ్, ఏం.నరేష్, కిషన్, పట్టేపు ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డిపో మేనేజర్

నవతెలంగాణ-లింగంపేట్

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతను పాటించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందిరా విద్యార్థినిలకు సూచించారు. బుధవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా డిపో మేనేజర్ తెలంగాణ ఉమెన్స్ రెసిడెన్షియల్ పాఠశాల వెళ్లి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ.. రోడ్డు భద్రతలు పాటించినట్లయితే ప్రమాదాలు జరగవు అన్నారు. అనంతరం పిల్లలకు రోడ్డు భద్రత మీద వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలో మొదటి బహుమతి రోష్ణ, రెండవ బహుమతి శ్రీ వర్షిని, మూడోవ బహుమతి సజ్జన గెలుపొందారు. పిజిఎస్ఆర్‌టిసి డిపో మేనేజర్ బహుమతులు అందించారు. స్టాఫ్, కామారెడ్డి డిపో సమీర్ పాల్గొన్నారు.

సాందీపని డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా



నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా కేంద్రంలోని సాందీపని డిగ్రీ కళాశాలలో ప్రముఖ కంపెనీ పిరామాల్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు వివిధ ఉద్యోగాలకు బుధవారం క్యాంపస్ ప్లేస్మెంట్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 255 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో 51 మంది విద్యార్థులు ఎంపిక కాబడ్డారనీ కళాశాల డైరెక్టర్ హరిస్మరణ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో టాస్క్ ఆర్ఎం శ్రీనాథ్ రెడ్డి, ప్రిన్సిపల్ సాయిబాబు, అకాడమిక్ ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్, టాస్క్ ఇన్చార్జ్ గణేష్, తదితరులు ఎంపికై విద్యార్థులను అభినందించారు.